



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 9, పేజీలు - 08

గురువారం, మే 2, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# ఢిల్లీ సుల్తానులకు భయపడను

- రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- 2002లోని మీ సీక్రెట్ నివేదికను బయటపెట్టానని వ్యాఖ్య
- ఢిల్లీ సుల్తానులకు నేను లొంగిపోతాననుకుంటున్నారా? అని ప్రశ్న
- బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమేనని వ్యాఖ్య
- ఇది నాపై దాడి మాత్రమే కాదు, తెలంగాణపై, బడుగు బలహీన వర్గాలపై దాడిగా పేర్కొన్న సీఎం
- ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల వేళ దేశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రిజర్వేషన్ల అంశం పెను దుమారాన్ని రేపుతోంది. రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేయాలని చూస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే కాంగ్రెస్ పార్టీనే ఆ ప్రయత్నం చేస్తోందని అధికార బీజేపీ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ఇదే అంశం ప్రస్తుత ఎన్నికల్లో తీవ్ర మాటల యుద్ధానికి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలోని సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల అంశంపై బీజేపీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా గతంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రయత్నాలు చేసిందని తెలిపారు. అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సమీక్షించాలని 2000లో ఓ గెజిట్ జారీ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్నపుడు రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ చేసిన ప్రసంగంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని పేర్కొన్నారు. పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోందని తెలిపారు. తాను చేసిన వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలకు ఉందని చెప్పారు. ఇక ఎన్నికల్లో గెలవడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈడీ, సీబీఐ, ఢిల్లీ పోలీసులను వాడుకుంటోందని మండిపడ్డారు.అంతేకాకుండా కులం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం సరైంది కాదని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్‌జీ వైద్య 2015లో పత్రికల్లో వ్యాసాలు రాశారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్‌జీ వైద్య రాసినట్టుగానే 2025 నాటికి దేశంలో రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని బీజేపీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని రిజర్వేషన్ల రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలని అడుగుతోందని చెప్పారు.

6లో ▶

## ఢిల్లీలో బాంబు బెదిరింపులతో అలజడి

- 60కిపైగా పాఠశాలలకు బాంబు బెదిరింపులు
- చాణక్యపురిలోని పాఠశాలకు తొలి బెదిరింపు మెయిల్
- విద్యార్థులను ఖాళీచేయించి బయటకు పంపిన టీచర్స్
- ఐపీ అడ్రస్‌ను గుర్తించే పనిలో సైబర్ క్రైమ్ పోలీసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు బాంబు బెదిరింపుల రావడం తీవ్ర కలకలం రేగుతోంది. స్కూల్‌లో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు. దీంతో

6లో ▶

## ఏపీలో రాజకీయ కుటుంబ కథా చిత్రం

4లో ▶



## కేసీఆర్‌కు ఈసీ షాక్

- ఎన్నికల ప్రచారంపై నిషేధం

- కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల నిషేధం విధించిన ఈసీ
- తన మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకోలేదన్న కేసీఆర్
- స్థానిక మాండలికాన్ని అధికారులు అర్థం చేసుకోలేదని వ్యాఖ్య
- కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో వైఫల్యాన్నే తాను ప్రశ్నించానన్న కేసీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై రెండు రోజుల పాటు నిషేధం విధించింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఫిర్యాదుపై ఎన్నికల సంఘం ఈ మేరకు చర్యలు తీసుకుంది. సిరిసిల్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఈసీ ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ఏప్రిల్ ఐదో తేదీన సిరిసిల్లలో పర్యటించిన కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేసింది. కేసీఆర్ వ్యాఖ్యలు ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఈసీ కేసీఆర్ నుంచి వివరణ కూడా తీసుకుంది. అయితే

6లో ▶

## హస్తం గూటికి ఇంద్రకరణ్ రెడ్డి

- బీఆర్ఎస్ కు రాజీనామా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి పార్టీకి ఓటమి తర్వాత వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా, ఇతర ఉన్నత పదవులు అలంకరించిన వారంతా అధికారం పోయేసరికి పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది సీనియర్లు పార్టీకి గుడ్ బై చెప్పగా తాజాగా మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. చాలా రోజులుగా ఇంద్రకరణ్ రెడ్డి పార్టీని వీడుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, తాజాగా అది

6లో ▶

## జగన్ భూములు ఇస్తాడు కానీ లాక్కోడు

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వివాదంపై జగన్ స్పందన



- అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో వైసీపీ ఎన్నికల సభ
- విపక్షాల విమర్శలకు సమాధానమిచ్చిన సీఎం జగన్
- భూములపై సర్వ హక్కులు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని వెల్లడి
- చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

**అనకాపల్లి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ చట్టంతో రైతుల ఆస్తులకు ఎసరు పెట్టారని ఎవరైనా భూమిని లిటిగేషన్ లో పెడితే కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా చట్టం తెచ్చారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఆన్ లైన్ లో పేర్లు మార్చి ఇష్టారీతిన రైతుల పొలాలు, ఆస్తులు దోచుకోవడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ కావడంతో ఇవి దుమారం రేపుతున్నాయి. ఈ అంశంపై సీఎం జగన్ పాయకరావుపేట ఎన్నికల ప్రచారంలో స్పందించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై విపక్షాలన్న దుష్ప్రచారం చేస్తున్నాయని

6లో ▶

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

- సీఈవో కీలక అప్డేట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల బరిలో మొత్తం 525 మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా

6లో ▶

## దిశ కేసులో పోలీసులపై చర్యలొద్దు


- పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలన్న సిర్పూర్ కమిషన్
- హైకోర్టును ఆశ్రయించిన పోలీసు అధికారులు
- పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని స్టే విధించిన హైకోర్టు

6లో ▶



## డేంజర్ జోన్‌లో తెలంగాణ

- 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణ ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. తెలంగాణలో ఎండల తీవ్ర కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ప్రకటించింది.

6లో ▶

## వివేకా హత్యకు రూ.40 కోట్ల డీల్

- సీబీఐ ఆధారాలతో అవినాష్ పనేనని తెలిసింది
- జగన్ కు తొమ్మిది ప్రశ్నలను సంధించిన షర్మిల
- నవ సందేహాలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్



**కడప (ప్రశ్న న్యూస్)** బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు రూ. 40 కోట్ల డీల్ జరిగిందని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని, ఆ సమయంలో తమకు ఈ విషయం తెలియదని, ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చెప్పారు. బద్వేల్ నియోజకవర్గం, పోరు మామిళ్లలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడూ వివేకాను అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని అన్ని ఆధారాలు చెబుతున్నాయని, మొబైల్ రికార్డ్స్,గూగుల్ లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయని

6లో ▶

## సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావని అర్థమైంది

- గుంటూరులో చంద్రబాబు భారీ రోడ్ షో, అనంతరం సభ
- మహిళలు కూడా మగవారితో సమానంగా రోడ్ షోలో పాల్గొన్నారన్న చంద్రబాబు
- అమరావతి రాజధాని కొనసాగి ఉంటే గుంటూరు అభివృద్ధి చెందేదని వెల్లడి
- సైకో వచ్చి నాశనం చేశాడని వ్యాఖ్యలు, ముస్లింలపై చంద్రబాబు హామీల వర్షం



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు గుంటూరు రోడ్ షోలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో నవ్యోత్సాహం పొంగిపొర్లుతోందని అన్నారు. బుధవారం గుంటూరులో నిర్వహించిన రోడ్ షోలో మహిళలు కూడా మగవారితో సమానంగా జెండాలు పట్టుకుని పరుగులు తీశారని, ఇది చూశాక సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావని అర్థమైందని అన్నారు. అమరావతిలో గుంటూరు ఓ భాగమని, అమరావతి రాజధాని కొనసాగి ఉంటే గుంటూరు

6లో ▶

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్ గౌడ్ ఎన్నిక



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నాగుల గారి సుధాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం తనవంతున శ్రాశక్తులతో గ్రామం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని బిఆర్ఎస్ పార్టీని బలోపితం కోసం న వంతున అన్ని విధాలుగా కార్యకర్తలను ఎల్లవేళల అందుబాటులో ఉండి కార్యకర్తల కష్టాన్ని నా కష్టాన్ని గా భావిస్తూ మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటం రెడ్డి గెలుపు కోసం కిష్టాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి మెదగడ్డ పైన బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి మన మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు గిఫ్ట్ గా ఇస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరునగర్ గోదావరి వెంకట రాములు , నూతన గ్రామ ఉప అధ్యక్షులు వరిగుంతం నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల సంఘటిత శక్తికి ప్రతీక మే డే.

## మంథని మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ కార్యాలయంలో మేడే వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను చైర్మన్ పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి మాట్లాడుతూ 24 గంటలు సమాజం పట్ల పూర్తి అవగాహనతో, నిబద్ధతతో పని చేసే కార్మికుల పట్ల ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తక్కువేనని తెలిపారు. 1886 సంవత్సరంలో షికాగోలో జరిగిన సంఘటన మేడే పుట్టుకకు కారణమైందని తెలిపారు. ప్రపంచ కార్మికుల హక్కుల కోసం అనేక కార్మిక ఉద్యమాలు జరిగాయని దీనిలో ప్రధాన ఏజెండా కార్మికులకు 8 గంటల పని దినాలను కేటాయించాలంటూ జరిగిన ఉద్యమాల్లో అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని వారి ప్రాణ త్యాగాలకు గుర్తుగా మే 1 తేదీని ప్రపంచ కార్మికుల దినోత్సవం గా అన్ని దేశాలు గుర్తిస్తున్నాయని, కొన్ని ప్రాంతాల్లో కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలను సైతం మే1 తేదీన అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వికె రవి, కాంగ్రెస్ నాయకులతో పాటు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించాలి



**మంథని( ప్రశ్న న్యూస్,)** మేడేను పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో మంథనిలో ఘనంగా మేడే కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మంథని మున్సిపల్ కార్యాలయం నుండి మొదలుకొని మంథనిలోని పురవీధులుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి గాంధీ చౌక్ లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కే. రగోతం రెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మే డే స్ఫూర్తిగా సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని మండిపడ్డారు. 26 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లను తీసుకువచ్చి కార్మిక వర్గం మీద దాడి చేస్తుందని అన్నారు. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తేవడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడే సందర్భంగా టచ్చగారి కిషన్ రావు కిట్టన్న కార్మికులకు టోపీలు ఎర్ర కండువాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చింతల గోవింద్, వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, సింగారపు గట్టయ్య, మల్లేష్ ,భాగ్య ,పోచమ్మ, లక్ష్మి, కమల, కార్మికులు పాల్గొన్నారు

# మంథని సబ్ స్టేషన్‌లో ఫీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ విద్యుత్‌కు అంతరాయం

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించిన ఎస్సీ సుదర్శన్





**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కె.వి ఎస్ ఎస్ లో కాకర్లపల్లి ఫీడర్ సిటీ బ్లాస్ట్ కావడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్ఫార్మర్ లో ఆయిల్ ఫైరింగ్ కావడంతో మంథని టౌన్ తో పాటు కాకర్లపల్లి సూరేపల్లి గంగాపురి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎస్సీ బొంకూర్ సుదర్శన్ సబ్ స్టేషన్ సందర్శించి మంథని డి ఈ ఈశ్వర ప్రసాద్, ఏ ఈ చిన్నాల మల్లయ్య లతో పరిస్థితిని సమీక్షించారు. ఉదయం 10 గంటలకు బ్లాస్టింగ్ వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా ఎస్సీ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించి 11 గంటలకు సరఫరా ఇవ్వడం జరిగింది. లీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ కావడంతో ఫైర్ స్టేషన్ అధికారి సదానందం తమ సిబ్బందితో హుటాహుటిన సబ్ స్టేషన్ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ మల్లయ్య మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికమవడంతో ట్రాన్స్ఫార్మర్లలో ఆయిల్ లీకేజ్ వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పెద్దపల్లి ఎస్ ఈ సుదర్శన్, డి ఈ ఈశ్వర ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారని ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న విద్యుత్ సిబ్బంది సకాలంలో పనులు పూర్తి చేయడం మూలంగా విద్యుత్ సరఫరా కొనసాగించగలిగామని ఆయన పేర్కొన్నారు.

# వివాహ వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించిన కొడుకు కూతురు



**మంథని (ప్రశ్న న్యూస్,)** మంథని పట్టణ మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి 27వ పెళ్లిరోజు సందర్భంగా వారి కూతురు కుమారుడు నిహారిక శివకుమార్ మంథని పట్టణంలో మేడే సందర్భంగా కార్మికులకు బాటసారులకు అల్పాహారం, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు . ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ప్రతి సంవత్సరం చేస్తూనే ఉన్నారు. ఇలాంటి దంపతులను ప్రజలు మంచి ఆశీర్వాదంతో దీవించాలని వారు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉడిపి హోటల్ సిబ్బంది, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో బీ అర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ని గెలిపించండి
- మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్
- ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి
- సతీమణి ప్రణతి రెడ్డి...కుమారుడు భారత్ రాజ్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ పార్లమెంటు బిఅర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి తరపున మెదక్ మున్సిపాలిటీలో 11 వ వార్డు ,18 ,వ వార్డు,25 వ వార్డుల్లో అభ్యర్థి సతీమణి ప్రణితా రెడ్డి,కుమారుడు భారత్ రాజ్ రెడ్డి లతో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు సులోచన ప్రభు రెడ్డి,వార్డు మామిళ్ళ ఆంజనేయులు,అర్ కే శ్రీనివాస్,అకిరెడ్డి కృష్ణా రెడ్డి,11 వ వార్డ్ ఇన్చార్జి ఇస్మాయిల్ నాయకులు కాసపురం మధు, గడ్డమీద కృష్ణ గౌడ్,ల ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లో బిఅర్ యస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. పోస్టర్లు ,కరపత్రాలు ఇంటింటికి తిరిగి అందించి వేంకటరామ్ రెడ్డి కి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. బీజేపీ మతం పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. మాజీ సిఎం కెసిఆర్ గారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల రుణమాఫీ చేయలేదని విమర్శించారు. కారు గుర్తుకు ఓటువేసి బిఅర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి గారిని గెలిపించాలని ఓటరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ఇన్చార్జి లు జూబెర్ ,కాదర్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మేడే సందర్భంగా ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ విద్యుత్ కార్యాలయం,చందానగర్ హుడా కాలనీలలో,మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్మిక నాయకులు జగదీష్ ,ఆనంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం, కార్మికుల హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు అని అన్నారు. కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వము కాలరాస్తుందని అన్నారు. సంపద సృష్టించే కార్మికులకు కనీస వేతనాలు కూడా లేవని అన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని రాబోయే ఎన్నికల్లో బీజేపీకి కార్మికులు ఉద్యోగులు అందరు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి. శోభన్, జోన్ కమిటి సభ్యులు వి.మాణిక్యం,జోన్ కార్యదర్శి కె. కృష్ణ విద్యుత్ కార్మికులు, అంగన్ వాడి కార్మికులు, మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,మహేందర్, శివ, కృష్ణ,నాగమణి,యశోద, శివలీల,ము తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

- గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖలీల్
- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలీల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్,సోఫా నగర్ కు చెందిన సుమారు 500మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అన్ని మతాల,కులాల అభివృద్ధి కి కృషి చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా, దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కొ ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, పల్లపు సూరందేర్, దయాకర్ యాదవ్,పోచయ్య,డీసీసీ జనరల్ సెక్రటరీ కోమరగొని సురేష్ గౌడ్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్,జహంగీర్, జుబేర్,హసన్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై ఉద్యమించాలి

కా. సత్యనారాయణరెడ్డి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకల భారీ కార్మిక ర్యాలీ.
- మే డే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక ఉద్యోగ హక్కుల సాధనకై ఉద్యమించాలి





**మహబుబ్ నగర్ (ప్రశ్నాన్యూస్)** 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో బుధవారం నాడు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) వైద్య రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ, సూపర్వైజర్ సిబ్బందితో ఆస్పత్రి ప్రాంగణంలో భారీ కార్మిక ర్యాలీ నిర్వహించి ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారుల ఆట పాట కార్మికుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఆసుపత్రి కార్మికులకు ఏఐటీయూసీ నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాతెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతు వైద్య ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొవాలని డిమాండ్ చేసారు. రెగ్యులర్ సిబ్బంది పెండింగ్ డిఏలు, సరెండర్, జిపిఎఫ్ తదితర పెండింగ్ బకాయలను వెంటనే విడుదల చేస్తు కాలాయాపణ చేయక వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతలు మధుసూదన్ రెడ్డి, పి.సురేష్, కోటేశ్వర్ రెడ్డి, అరుణ్, కిషోర్, గోపాల్ నాయక్, చెన్నయ్య, జె నరసింహ, మొగులయ్య దేవానంద్, రంగన్న , బాలకోటి, యాదయ్య, అంజి రామకృష్ణ, రాఘవేందర్ నైసన్ యుగంధర్ రెడ్డి మున్నా పద్మ. దేవీ, వసంత సత్యమ్మ, వరలక్ష్మి, ఇందిరా లక్ష్మి, అంజమ్మ, నాగలక్ష్మి మంగమ్మ, సునీత, పద్మ జ్యోతి, అలివేలమ్మ భాగ్యలక్ష్మి, శ్యామల, వసంత ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం లో ఉద్యానవనాలలో మట్టి మూకళ్ళ ఏర్పాటు





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** వేసవి తీవ్రత దృష్ట్యా దేవస్థానం నిర్వహిస్తున్న ఉద్యానవనాలలో పక్షులకు నీటిని అందించేందుకుగాను మరియు ఆహారంగా ధాన్యపు గింజల కోసం ఉద్యానవనాలలో మట్టి మూకళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది. రుద్రవనం (రుద్రపార్కు), శంకరవనం, సర్వతోభద్రవనం, బ్రామరీవనం, గులాబీవనం, మల్లమ్మతోట, శ్రీపర్వతవనం తదితర వనాలలో పక్షులకు ఆహారంగా ధాన్యపు గింజలను అందుబాటులో ఉంచి మూకళ్ళను ఏర్పాటు చేసిన వాటిలో ఎప్పటికప్పుడు నీరు ఉండేలాగ చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. అలాగే మరికొన్ని ఉద్యానవనాలలో కూడా మట్టి మూకళ్ళను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్థానికులందరూ కూడా తమ గృహాలలో కూడా పక్షుల కోసం నీరు, ఆహారం అందేలాగ మూకళ్ళను ఏర్పాటు చేయాలని తెలిపారు. వీటివలన పక్షులకు ఆహారం, నీరు అందుతుందని పేర్కొన్నారు.

## మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై

# కార్మికులు ఉద్యమించాలి.

### - సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు డిమాండ్

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో వివిధ యూనియన్స్ సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ... నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు పోరాడాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికులకు కనీస వేతనం 26000 సాధించుకునే వరకు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు కార్మికులకు పిలుపునిస్తున్నదన్నారు. 1886 మే 1 నా చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. 1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమరశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ రోజు నుంచి మే డే కార్మికుల రోజుగా ఏర్పడిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలు అర్పించారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను అన్ని రద్దు చేసిందన్నారు. వాటిని నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించిందన్నారు. కానీ కార్మిక చట్టాలను సవరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగం అంతా ముఖ్యంగా రైల్వేలు, ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ అంగాలన్నీ ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు పార్లమెంటులో చట్టాలు చేస్తున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా ఈరోజు కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.

ఈరోజు మేడే సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు. కానీ సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు మరియు కింది స్థాయి కార్మికులతోటి ఈరోజు కూడా వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణంలో కూడా అనేక షోరూంలు, షాపులు కొనసాగుతున్నాయన్నారు. ఒకవేళ ఎవరితోనైనా కార్మికులతో పని చేయిస్తే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి, లేదంటే వేతనం ఇవ్వాలి. ఆ రకంగా



ఈరోజు ఆ పరిస్థితులు లేవన్నారు. మే డే సెలవులు రద్దు చేస్తే దాని పునరుద్ధరణ కోసం సిఐటియు కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈరోజు ఎక్కడైనా షాపులు తెరచి ఉన్నట్లయితే లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మేడే సాక్షిగా రేపు రాబోయే రోజుల్లో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని, అసంఘటిత కార్మికులు ఐక్యం కావాలని సిఐటియు పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, రాములు, సురేష్, పుష్ప, శంకరయ్య, ఆంజనేయులు, నందు, భీమేష్, రిజ్వన, రమేష్, శుఖుర్, దాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ని ఇల్లెందు గెస్ట్ హౌస్ లో కలిసిన వెంకటాపురం బిఆర్ఎస్ నాయకులు



**నూగురు వెంకటాపురం(ప్రశ్న న్యూస్ )** వెంకటాపురం నాయకులతో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మే 13 వ తారీకు నాడు జరగబోయే ఆటువంటి లోకసభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచిస్తూ ఆరు నెలల క్రితం 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను నిలబెట్టుకోలేకపోయింది కనుక కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి టిఆర్ఎస్ కార్యకర్త నాయకులు కష్టపడి పనిచేసి కవితను గెలిపించుకుని రావాలని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల అధ్యక్షులు గంప రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్, చెరుకూరి సతీష్, గుడుంబా సాయి, శ్రీను.

# కార్పొరేటర్ రావుల శేషగిరి చేరికతో..

**- గాజులరామారంలో బలోపేతమవుతున్న కమలం పార్టీ**

**- ఈటెల సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి భారీగా చేరికలు**





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** 125 గాజులరామారం డివిజన్ వ్యాప్తంగా క్రమంగా భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుంది. స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి రావు ఇటీవల నిజాంపేట్‌లో జరిగిన బీజేపీ రోడ్‌షో కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరిన నేపథ్యంలో బుధవారం ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ రావుల శేషగిరి రావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి భారీగా చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ఆధ్వర్యంలో సుమారు 2000 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాళ్లు ఈటెల సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఈటెల, రావుల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, పదేళ్ల మోడీ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దేశం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజలందరూ మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, కావున మూడోసారి కూడా మోడీ ప్రభుత్వమే ఏర్పడబోతుందని, తప్పకుండా అందరూ కమలం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో బిజెపికి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని, రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో 8 సీట్లు బిజెపి గెలుస్తుందని, 2029లో కుత్బుల్లాపూర్‌లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.

## ప్రజా సమస్యలను తీర్చే రాగిడి లక్ష్మారెడ్డి విజయం తథ్యం: ఎం.డి. ముస్తాక్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్లోని గాంధీనగర్, అరవింద్ నగర్, జనప్రియ అపార్ట్మెంట్స్, తదితర కాలనీలలో పర్యటించి మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎం.డి.ముస్తాక్ మాట్లాడుతూ ప్రచారంలో ఎక్కడ వెళ్లినా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బ్రహ్మాండమైన మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తామని, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, ప్రజా సమస్యలను తీర్చే రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుంటామని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఈ సందర్భంగా ముస్తాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పని సంపత్ కుమార్, మహేందర్, లింగం, వెంకటేష్, సైద్దులు, మేస్త్రి సుభాష్, ఎల్ఐసి శ్రీనివాస్, అబేది భాయ్, కుతుబ్ భాయ్, రఘువీర్ రెడ్డి ,సర్వ ప్రేమ్రాజ్, కిషన్, ధనరాజ్, బుచ్చయా, యాదగిరి రెడ్డి, సిద్ధిక్, రబ్బానీ, డిషు బబ్లు, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# 52శాతం పిట్ మెంట్ తో పీఆర్సీ ప్రకటించాలి

**- ఉద్యోగుల వేతనాల స్థిరీకరణ పై పీఆర్సీ కమిటీ తో టీ.జీ.ఎం.ఈ.యూ. నాయకుల సమావేశం**

**- ఉద్యోగుల వేతనాలలో ఉన్న వ్యత్యాసాలను సవరించాలి. - వైద్యశాఖలో పనిచేసే వారందరికు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలి.**

**- అప్రాన్ వెసుకొనే వారికి యూనిఫాం అలవెన్స్ మంజూరు చేయాలి.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్త పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, కాలాయాపణతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్ - 1725) అధ్వర్యంలో బుధవారం నాడు బీ.అర్.కే భవన్ లో పీఅర్సీ కమిటీ సభ్యులతో సమావేశమైన యూనియన్ నాయకులు ఉద్యోగుల జీత భత్యాలు ఇతర అలవెన్స్ లలో గల వ్యత్యాసాలపై చర్చించారు. అలాగే కొత్త పీఅర్సీ లో వేతన స్థీరీకరణ, మాస్టర్ స్కేల్ ఇతర అలవెన్స్ ల వంటి అంశాలపై పలు సూచనలు చేస్తు గత పీ.ఆర్.సీ లో నోషనల్ ఇంక్రిమెంట్ పేరుతో ఉద్యోగులు 3 సంవత్సరాల వేతనాన్ని నష్టపోయారని, ఈ పీ.ఆర్.సీ లో నైనా 52 శాతం ఫిట్మెంట్ తో పీ.ఆర్.సీ ని వెంటనే ప్రకటించాలని కోరారు. ఇక వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులందరికి రిస్క్ అల్లవెన్స్ మంజూరు చేయాలని, ఆరోగ్య శ్రీ ఇంటెన్సివ్ అమౌంట్ ఫార్మసీ విభాగం వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఉన్న నిబందనలకు అనుగుణంగా ఎం.ఎన్.ఓ లకు ఆదనపు హెచ్.ఆర్.ఎ ఇవ్వాలని, ఫార్మసిస్టులు, లాబ్ టెక్నిషియన్లకు ఆప్తాలమిక్ అసిస్టెంట్లతో సమానంగా పేస్కేల్ ను సవరించాలని, ఫార్మసీ గ్రేడ్1, లాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 1 లకు హెడ్ నర్స్ తో సమానంగా, ఫార్మసీ సూపర్ వైజర్, జూనియర్ అనలిస్ట్, చీఫ్ రేడియోగ్రఫర్లకు నర్సింగ్ సూపరింటెండెంట్ తో సమానంగా వేతనాలను సవరించాలని కోరారు. పారామెడికల్, ఫిజియోథెరపీ, ఫార్మసీ, లాబ్, రేడియాలజీ సిబ్బందికి యూనిఫాం అలవెన్స్ మంజూరు చేయాలని కోరారు. అఫ్రాన్ ధరించే ప్రతి ఉద్యోగికి కూడా యూనిఫాం అలవెన్స్ ఇవ్వాలని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వీరేష్ బాబు



రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, యూనియన్ నాయకులు అల్తాఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకుంటాం

**: బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అన్ని పార్లమెంట్ పరిధిలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించుకొని పార్లమెంటుకు పంపే విధంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకెళుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు. బీసీ సమాజ్ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ సమాజ్ చాలా రోజులుగా తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో తమ బీసీ సమాజ్ ఆధ్వర్యంలోని కుల సంఘాల, ప్రజా సంఘాల ద్వారా మన ఓటు మనమే వేసుకుందాం అనే ఒక నినాదంతో ముందుకెళ్తూ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బరిలో నిలిచిన బిసి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులుగా రెడ్డి వర్గానికి చెందిన వారిని బరిలో నిలపడం జరిగిందన్నారు. అక్కడ ఇండిపెండెంట్ గా బరిలో ఉన్న బీసీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి తమ సంఘాల ద్వారా, అన్ని మండల కేంద్రాల్లో పని చేస్తూ బీసీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.అన్ని ప్రధాన పార్టీలకు బీసీ జనాభా అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీసీలకు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని చాలా సందర్భాల్లో ఆయా పార్టీల అధ్యక్షులకు లేఖల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అయినా బీసీలకు ఇవ్వకుండా రెడ్డిలకు ఇచ్చిన స్థానాల్లో వాళ్లను ఓడించడమే ధ్యేయంగా ముందుకెళ్లి , అక్కడ బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటామని సంగెం సూర్యారావు అన్నారు.మల్కాజిగిరి నుంచి ఈటెల రాజేందర్, భువనగిరి నుంచి బూరనర్సయ్య గౌడ్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్, హైదరాబాద్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ లకు బీసీ సమాజ్ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడాల శ్రీనివాస్ సాగర్, యువజన నాయకుడు నల్లతీగల రాజు, హైదరాబాద్ జిల్లా నాయకులు మానేకర్ విజయ్ కుమార్, జల్లి సావంత్ గిరి మందుల మరియు తదితరులు పాల్గొన్నారు..

# పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

**అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్)** పోరాటాలతో సాధించుకున్న ఫలితాలను స్మరించుకుంటు పోరాట స్మృతిని పెంపోందించికొని హక్కుల సాధనకు ఉద్యమించాలని డాక్టర్ దేవి నాగేశ్వరి పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రంలో బుదవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు కామ్రెడ్ శాంత్ కుమార్, సీనియర్ కామ్రెడ్ మజీద్ యూనియన్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యఅథితిగా పాల్గోన్న డాక్టర్ దేవి నాగేశ్వరి మాట్లాడుతు మేడే ఉత్సవాలను మన దేశంలోనే కాక ప్రపంచం లోని అనేక దేశాలలో జరుపుకుంటారని తెలిపారు. మేడే (కార్మిక దినోత్సవం) ఒక గొప్ప చారిత్రాత్మక చైతన్య దినమని అభివర్ణించారు. బ్రాంచ్ అధ్యక్షులు కామ్రెడ్ శాంత్ కుమార్ మాట్లాడుతు కార్మిక లోకం చేసిన ఉద్యమ పోరాటాలతో బానిసత్వం, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా శ్రమ దోపిడిని ఎదురిస్తు కీలక హక్కులు సాధించుకున్న రోజే మేడే అని తెలిపారు. రవికుమార్ సంతోజు మాట్లాడుతు కార్మిక లోకానికి మేడే ఒక పెద్ద పండగ రోజని, పోరాటాలతో శ్రమకు తగిన గుర్తింపును, రోజుకు 8.గంటల పని హక్కును సాధించుకన్న రోజును మేడేగా ( కార్మిక దినోత్సవం) జరుపుకుంటున్నామని తెలిపారు. చికాగోలో కొంత మంది మహనీయులు ఉద్యమ పోరాటాలతో రక్తాన్ని చిందించి కేవలం తమ దేశంలోనే కాక ప్రపంచానికే కొత్త వెలుగులు అందించారని తెలిపారు. కాని 1985 తరవాత అన్ని రంగాలలో చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకునోచుకోవడం లేదు. ముఖ్యంగా ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పుట్టుకొస్తు కార్మికుల హక్కులు కాలరాచి శ్రమ దోపిడికి పాల్పడుచున్నాయి. దీనికి కారణం పెట్టుబడిదారి వ్యవస్త. ఇది ఉన్నంత కాలం ఎక్కువ గంటలు పని చేయిస్తు కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడడం సర్వసాధారణమై పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు గాను అన్ని రంగాలలో కార్మికులు ఏకమై శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మిక చట్టాల అమలుకై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్మిక ప్రభంజనాన్ని గుర్తించే విధంగా పోరాటాలు చేస్తేనే కార్మిక లోకం మనుగడ సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబుబ్ అలీ, నసీర్, యాసీన్, ఖాధర్, ఫారుక్, ఆజం, నీరజ, వీణ, అనురాధ, హారిక, రాధిక, సుధాకర్, అలీం, రవి, ప్రదీప్, నరేష్, బాలకుమార్, గోపాల్, లక్ష్మి, స్వప్న , జ్యోతి, శ్రావన్, గంగాధర్,





# ఎన్ఎంసీ 22వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్‌లో స్థానిక డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి కుమార్తె మనీషారెడ్డిలు హాజరై వారి చేతులమీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మనీషారెడ్డి మాట్లాడుతూ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, పట్నం సునీతరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నిజాంపేట్ కార్పొరేషన్‌లో నెలకొన్న అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తుందని తెలిపారు. అనంతరం నర్సారెడ్డి భూపతరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసి పనిచేస్తూ ప్రచారం నిర్వహించాలని కోరారు. అనంతరం కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్‌గిరిలో పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని, ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మేడే వేడుకల్లో పాల్గొన్న విశాల్ గౌడ్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఐడిఎ జీడిమెట్లలో ఎస్ వి కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఏ.ఆర్.లైఫ్ సైన్సెస్, యూనిట్ - 2లో బుధవారం జరిగిన వేడుకల్లో కార్మిక యూనియన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాల్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నామని, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి వి.తనింద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి యం.గోవర్ధన్, ఆర్. కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి పి. కృష్ణ, టి.రామ్మూర్తి, కోశాధికారి యం.సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, మాద రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, యం.డి. రషీద్, జిట్ట రామేశ్వర్ రెడ్డి, ఉరడి మల్లికార్జున్, కారింగుల నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లిలో బుధవారం యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ మొబైల్ క్యాంపెయిన్ సమీక్షా సమావేశం, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ అక్షేయ్ కులకర్ణి, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సాయి కిరణ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్షేయ్ కులకర్ణి మాట్లాడుతూ ఖచ్చితంగా ప్రతి ఒక్కరు రాహుల్ గాంధీ న్యాయ్ గ్యారెంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని కోరారు. పొన్నం తరుణ్ గౌడ్, సాయి కిరణ్ రెడ్డిలు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని, కష్టపడి పని చేసిన వాళ్ళకి ఖచ్చితంగా గుర్తింపు ఉంటదని, యువజన కాంగ్రెస్ డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లో అగ్ర స్థానాల్లో ఉన్నవారికి ఇందిరమ్మ కమిటీలలో కూడా చోటు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. కంది శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే వాళ్ళకి తాము అండగా ఉంటామని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ డోర్ టూ డోర్ మొబైల్ క్యాంపెయిన్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అగ్ర స్థానంలో ఉన్నందుకు కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు నరేష్‌ని అభినందించారు. అనంతరం బంటు నరేష్ మాట్లాడుతూ రానున్న రెండు వారాలు అత్యంత కీలకం అని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ న్యాయ్ గ్యారెంటీల వివరాలు చేరేలా డోర్ టూ డోర్ ప్రచారం అత్యధిక సంఖ్యలో చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బత్తిన రాంకుమార్ గౌడ్, రమేష్ గౌడ్, రాజేష్ గౌడ్, రాజేష్ క్షత్రియా, సల్మాన్, కొంపల్లి మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివాజీ, దుండిగల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుమన్, కుత్బుల్లాపూర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నూతన్, సుభాష్ నగర్ యువజన కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రాజకీయ కుటుంబ కథా చిత్రం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు అంటేనే పార్టీలకు లీడర్లకు చాలా ప్రతిష్టాత్మకం. అయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికల అంతకు మించి అన్నట్టు ఉన్నాయి. ఒకప్పుడు తమ సామర్థ్యాన్ని పనితీరును చెప్పుకుంటూనే ప్రత్యర్థుల పనితనంపై విమర్శలు చేసుకునేవి పార్టీలు. ఇప్పుడు ఎలక్షనీరింగ్ మారింది. తమ సత్తా చాటుకునేందుకు ఎందాకైనా అన్నట్టు మారిపోయింది రాజకీయం. ప్రత్యర్థులకు సంబంధించిన ఏ చిన్న తప్పిదాన్నైనా బూతద్దంలో పెట్టి ప్రజల ముందు ఉంచుతున్నారు. దీనికి ఆయా నాయకులు కుటుంబాలు కూడా వంత పాడుతున్నాయి. సమయం చిక్కిందని రక్తసంబంధీకులపైనే తిరుగుబాటు చేస్తున్నారు.

## - వైఎస్ కుటుంబం నుంచే మొదలు




సొంత కుటుంబం నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న వారి జాబితాలో మొదట వినిపించే పేరు జగన్. గత ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ తరఫున, జగన్‌ను సీఎంగా చూడటానికి శ్రమించిన వ్యక్తుల్లో షర్మిల ఒకరు. కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగిన షర్మిల ఇప్పుడు జగన్‌పై తిరుగుబాటు చేశారు. ఆమెకు వివేక కుమార్తె సునీత కూడా మద్దతు పలికారు. వీళ్లిద్దరూ ఇప్పుడు జగన్ ఫ్యామిలీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వివేక హత్య కేసును కేంద్రంగా చేసుకొని జగన్‌ను ఎంపీగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డిపై పోరాడుతున్నారు.

## - కేశినేని కుటుంబ కథా చిత్రం




జగన్ కథా చిత్రం ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పుడు మొదలైతే విజయవాడ వేదికగా సాగుతున్న కేశినేని ఫ్యామిలీ వార్ ఎప్పుడో మొదలైపోయింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చే సరికి పీక్‌కు చేరుకుంది. విజయవాడలో కేశినేని నాని, చిన్ని మధ్య వార్ చాలా టర్న్‌లు తీసుకుంది. ఒకప్పుడు ఒకే మాటగా బాటగా ఉన్న సోదరులు ఇప్పుడు వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేస్తున్నారు. చిన్నికి టీడీపీలో ప్రాధాన్యత పెరిగిందని గ్రహించిన నాని బయటకు వెళ్లిపోయారు. టీడీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేసి వైసీపీలో చేరారు. అక్కడ విజయవాడ నుంచి పోటీ చేస్తున్నారు. తన కుమార్తెకు కూడా టికెట్ కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేశారని కూడా టాక్ నడిచింది. టీడీపీ నుంచి కేశినేని చిన్ని విజయవాడ పార్లమెంట్‌కు పోటీ చేస్తుంటే వైసీపీ తరఫున నాని బరిలో ఉన్నారు. ఇక్కడ అన్నదమ్ముల సవాల్ గట్టిగానే వినిపిస్తుంది. చివరకు ఎవరికి ప్రజలకు మద్దతు ఉంటుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

## - దువ్వాడ ఫ్యామిలీ డ్రామా




టెక్కలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్‌ది ఇదే పరిస్థితి. ఆయనకు వ్యతిరేకంగా భార్య దువ్వాడ వాణి తిరుగుబాటు జెండా ఎగరేశారు. ఆయనపై తాను స్వతంత్రంగా పోటీ చేస్తానంటూ ప్రకటించి సంచలనం రేపారు. భర్తపై భార్య పోటీ చేస్తున్నారు అనే వార్త రాష్ట్రవ్యాప్త సంచలనంగా మారింది. టికెట్ విషయంలో కూడా వీళ్లిద్దరి మధ్య అధినాయకత్వం దోబూచులాడింది. మొదట దువ్వాడ శ్రీనివాస్‌ను ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. తర్వాత వాణికి బాధ్యతలు అప్పగించారు. ఫైనల్ లిస్ట్ వచ్చేసరికి దువ్వాడ శ్రీనివాస్‌కు ఖరారు చేశారు. కుటుంబ కలహాలు టికెట్ విషయంలో జరిగిన పరిణామాలు అవమానంగా భావించిన వాణి రేసులో ఉంటానని ప్రకటించారు. పరిస్థితి గమనించిన అధినాయకత్వం భార్యభర్తలతో మాట్లాడి సమస్యను పరిష్కరించింది. చివరకు మెత్తబడ్డ వాణి పోటీ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.

## - బూడి ఫ్యామిలీలో ఫైటింగ్




ఇప్పుడు బూడి ముత్యాలనాయుడు ఫ్యామిలీ టాక్ఆఫ్‌ద టౌన్‌గా మారింది. అనకాపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న ముత్యాలనాయుడిపై కుమారుడు బూడి రవికుమార్ తిరుగుబాటు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆయన పేరు మీద సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. మా నాన్నను ఓడించండి అంటూ బూడి రవికుమార్ పిలుపునిచ్చాడనే విషయం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న ఫొటోల్లో తండ్రి ఫొటోపై ఎక్స్ సింబల్ వేసి రవికుమార్ వార్నింగ్ ఇస్తున్నట్టు ఉంది. దాని కింద రవికుమార్ అభ్యర్థిస్తున్నట్టు సర్క్యులేట్ అవుతోంది. కన్నకొడుకుకే న్యాయం చేయలేని వాడు ఓటేసిన ప్రజలకు ఏం న్యాయం చేయగలడు ఆలోచించి ఓటువేయండి మా నాన్న బూడి ముత్యాలనాయుడిని ఓడించండి అంటూ ప్రార్థించినట్టు ఉంది. ఇది ఎంత వరకు నిజమో తెలియదు కానీ బూడి ముత్యాల నాయుడి ఫ్యామిలీలో మాత్రం విభేదాలు ఉన్నట్టు చాలాకాలంగా ఆరోపణలు వస్తున్నాయి. బూడి ముత్యాలనాయుడికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య కుమారుడు రవి కుమార్, రెండో భార్య కుమార్తె అనురాధ. ప్రస్తుతం మాడుగుల అసెంబ్లీ నుంచి పోటీలో ఉన్నారు. అక్కడ తనకే టికెట్ వస్తుందని రవి కుమార్ ఆశించారు. కానీ వైసీపీ అధినాయకత్వం అనురాధ వైపు మొగ్గారు. ముత్యాలనాయుడు కూడా అనురాధకే మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. దీంతో మండిన రవికుమార్ మాడుగుల నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. ఓ వైపు సోదరి, మరోవైపు తండ్రిని ఓడించాలంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తండ్రికి వ్యతిరేకంగా రవికుమార్ పేరుతో పోస్టర్లు సోషల్ మీడియాలో వెలిశాయి.

## - చెరో పార్టీలో యనమల సోదరులు

ఇలా ఈ ఎన్నికల్లో హాట్‌టాపిక్‌గా మారిన మరో ఫ్యామిలీ యనమలది. తుని నియోజకవర్గం టీడీపీలో ఎప్పటి నుంచో యనమల సోదరుల మధ్య వార్ నడుస్తోంది. ఇద్దరూ ఒకే పార్టీలో ఉన్నప్పటికీ యనమల రామకృష్ణుడు తనకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుమార్తెకు ప్రయార్టీ ఇస్తున్నారని యనమల కృష్ణుడు గుర్రుగా ఉన్నారు. తుని టికెట్ వస్తుందని చివరి వరకు ఎదురు చూసిన కృష్ణుడికి మొండి చేయి తప్పలేదు. ఆ స్థానం నుంచి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్యను పోటీకి నిలబెట్టారు. దీంతో అసంతృప్తిగా ఉన్న కృష్ణుడు టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరిపోయారు. పార్టీ పుట్టినప్పటి నుంచి టీడీపీలో ఉంటున్న ఆయన ఇప్పుడు వైసీపీలో చేరడం చర్చనీయాంశంగా మారింది.

## - మేకపాటి చెరో దారి

ఒకప్పుడు ఏకతాటిపై ఉంటూ నెల్లూరు రాజకీయాలనే కాదు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉండే మేకపాటి ఫ్యామిలీ కూడా నిట్టనిలువునా చీలిపోయింది. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి చెరో పక్షం నిలబడ్డారు. రాజమోహన్ రెడ్డి వయసు రీత్యా రాజకీయాల్లో యాక్టివ్‌గా లేకపోయినా ఆయన కుమారుడు విక్రమ్‌రెడ్డి పోటీలో ఉన్నారు. పెద్ద కుమారుడు గౌతమ్‌రెడ్డి మరణంతో విక్రమ్ రెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి ఫ్యామిలీలో విభేదాలు వచ్చాయనే టాక్ ఉంది. చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి కూడా ఓ కారణంగా నెల్లూరు వాసులు చెప్పుకుంటారు. ఏమైనా సరే మేకపాటి ఫ్యామిలీ ఈసారి చెరో పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. మేకపాటి విక్రమ్ రెడ్డి వైసీపీ తరఫున బరిలో ఉంటే చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తరఫున పరీక్షకు ఎదుర్కొంటున్నారు.

## - ఇంకా ఉన్నాయి...

వీళ్లే కాకుండా ఆమదాలవలసలో తమ్మినేని సీతారాం, కూన రవి కుమార్ బంధువులే, అయినా వీళ్లిద్దరు వేర్వేరు పార్టీల నుంచి ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నారు. కూన రవికుమార్ టీడీపీ నుంచి నిలబడితే తమ్మినేని సీతారాం వైసీపీ నుంచి బరిలో ఉన్నారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి నంద్యాల ఎంపీగా టీడీపీ తరఫున పోటీ చేస్తున్నారు వరుసకు సోదరుడైన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. నందికొట్కూర్‌లో ఎవరు గెలవాలనేది సిద్ధారెడ్డి ప్రచారంపై ఆధారపడి ఉంటుందని ప్రచారం. ఆయన శబరికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. డోన్‌లో పోటీ చేస్తున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి బంధువైన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కూడా వేరే పార్టీలో ఉంటూ ప్రచారం చేస్తున్నారు. భూమ అఖిల ప్రియకు వ్యతిరేకంగా సోదరుడు కిశోర్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారు.

# జగన్ ఒక్క ఛాన్స్ అయిపోయింది

## - ఇంటికి పంపడమే మిగిలింది

**అనకాపల్లి (ప్రశ్న న్యూస్)** నాన్న లేని బిడ్డను, ఒకసారి అవకాశం ఇవ్వండని 2019 ఎన్నికల్లో జగన్ అడిగితే ప్రజలు ఒక్క ఇచ్చారని, దాంతో రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిన జగన్ ఇంటికి పంపడమే మిగిలిందన్నారు పవన్ కళ్యాణ్. ఒక్క ఛాన్స్ కే అదే ప్రజలకి భవిష్యత్తు లేకుండా చేశాడని, ప్రజలు ఈసారి వారి భవిష్యత్తుకు ఛాన్సు ఇచ్చుకోవాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో బుధవారం నిర్వహించిన వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'ప్రజల ఆస్తులన్నీ కాజేసే కుట్రతో తీసుకొచ్చిన జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును కేంద్రం మీదకు తోసి వైసీపీ చేతులు దులుపుకోవాలని చూస్తోంది. కేంద్రం చట్టాలు చేస్తే.. రాష్ట్రాలు తమకు అనుగుణంగా ముసాయిదా అమలు చేయాలా వద్దా అని నిర్ణయించుకోవాలి. ప్రజల ఆస్తులపై కన్నేసి, మరిన్ని అదనపు అంశాలను జోడించి "జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు"ను తీసుకొచ్చింది ఏపీ సర్కార్. ఈ చట్టం ప్రకారం భూమి ఎవరైనా కబ్జా చేస్తే కనీసం కేసులు, కోర్టులు కూడా ఉండవు. మన ఆస్తిలో మనం కొన్ని రోజుల పాటు ఉండకపోతే అది అన్యాక్రాంతం అయి, మనకు తెలియకుండానే చేతులు మారిపోతుంది. ఆస్తులకు సంబంధించి ఒరిజినల్ పత్రాలు మన దగ్గర ఉండవు. కేవలం జిరాక్స్ పేపర్లు ఇస్తారట. ఒరిజినల్స్ ప్రభుత్వం వద్ద ఉంటాయి. మన ఆస్తులు తాకట్టు పెట్టుకోవడానికి కూడా కుదరదు. ఈ జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టులో ఇలాంటి సవాలక్ష నిబంధనలు ఉన్నాయి. జగన్ కు ఓటేస్తే మన సొంత ఆస్తులన్నీ గాలిలో దీపాలే అవుతాయి. ఒక్కసారి ఛాన్సు అడిగి జగన్ ఎన్ని దాష్టీకాలు చేశాడో మీకు తెలుసు. ఈసారి ఆ తప్పు జరగకుండా చూసుకోండి. ప్రజలు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకునే ఛాన్సు ఇది. నాకు ప్రజల కోసం పోరాటం మాత్రమే తెలుసు. పోలవరం పునరావాస బాధితులకు అండగా ఉంటూనే, సెజ్ లలో భూములు కోల్పోయి నష్టపోయిన రైతులకీ అండగా ఉంటాను' అన్నారు.

## - ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా..

ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, దానికి సంబంధించి డిజిటల్ కార్డుల పంపిణీ దేశంలోనే ఓ ఆరోగ్య విప్లవం అవుతుందన్నారు. తమకు అందుబాటులో ఉండే పెద్ద ఆస్పత్రిలో చికిత్స పొందవచ్చు. దీనికి ప్రతి ఏటా ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల సాయం, 10 మందికి ఉపాధినిచ్చే స్టార్టప్, చిన్న పరిశ్రమలకు రూ.10 లక్షల రాయితీతో యువతను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దుతుంది. అలాగే ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి కోసం కూటమి కట్టుబడి ఉంది. ఉపాధి జోన్లను ఏర్పాటు చేసి, స్థానికంగా ఉండే ఉద్యోగాలను యువతకు అందేలా చేస్తామన్నారు.



## - కన్నబాబురాజు కాదు.. కన్నాల బాబు

ఓ చిన్న సోషల్ మీడియా పోస్టు పెడితేనే వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టింది. గడగడపకు కార్యక్రమంలో ఓ విద్యార్థి ఎమ్మెల్యే కన్నబాబురాజును ఫీజు రియంబర్సుమెంటు రాలేదని అడిగితే ఆ విద్యార్థిని చావబాదారని పవన్ అన్నారు. ఈ ఎమ్మెల్యే సింహాచలం ఆలయ భూములను ఇష్టానుసారం ఆక్రమించి భవంతులు కడుతున్నారు. 22 ఏ లోని నిషేధిత భూములపైనా కన్నేశారంటే ఎంతకు తెగించారో అర్థం అవుతుందన్నారు. నియోజకవర్గంలో ఎవరు ఇల్లు కట్టుకోవాలన్నా ఈయనకు పర్సంటేజీ ఇవ్వాలని హుకుం జారీ చేశాడు. కూటమి పాలనలో గంజాయి రవాణా చేసిన వారిని, మత్తు పదార్థాలు యువతకు అలవాటు చేసిన వారిని వదిలిపెట్టబోం అన్నారు. పాలన మొదలైన 100 రోజుల్లోపే గంజాయి ముఠాలకి ముకుతాడు వేస్తాం. ఆడబిడ్డలు తలెత్తుకొని తిరిగేలా చట్టాలను కఠినతరం చేస్తామన్నారు. ఎలమంచిలి నియోజవకర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందరపు విజయ్ కుమార్ ను గాజు గ్లాసు గుర్తుపై, అనకాపల్లి ఎంపీ కూటమి అభ్యర్థి సీఎం రమేష్ కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని పవన్ కళ్యాణ్ కోరారు.

## శ్రీ గణేష్‌కు మద్దతు తెలిపిన
# కంటోన్మెంట్ వికాస్ మంచ్

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ కంటోన్మెంట్..కంటోన్మెంట్ ఉప ఎన్నిక నేపథ్యంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కంటోన్మెంట్ వికాస్ మంచ్ సభ్యులు ఏబుల్,సంకి రవీందర్ లతో పాటు పలువురు కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి రఘునాథ్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కంటోన్మెంట్ లో శ్రీ గణేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు.కంటోన్మెంట్ ప్రాంతాన్ని జి హెచ్ ఎం సి లో విలీనం చేయాలని పోరాడుతున్న వికాస్ మంచ్ పోరాటానికి కాంగ్రెస్ మద్దతు తెలపడం శుభపరిణామం అన్నారు. కంటోన్మెంట్ ను జి హెచ్ ఎం సి లో విలీన ప్రక్రియ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కంటోన్మెంట్ లో స్కై వేలు,ఎలివేటెడ్ కారిడార్లు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.

## మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి
## వెంకట్రామిరెడ్డిపై ఫేక్ వీడియోల ప్రచారం

**మెదక్** రఘునందన్ రావు ఫేక్ వీడియోలు చేయిస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. హరీష్ రావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కు పోలీస్ స్టేషన్లో లో తప్పుడు ప్రచారాలపై ఫిర్యాదు చేస్తాం. గతంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఉపఎన్నికల సమయంలో లో కూడా ఫేక్ న్యూస్ ప్రచారం చేశాడు. గతంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్ఎస్ లో చేరినట్టు ఫేక్ వీడియో క్రియేట్ చేశాడు. వెంకట్రామిరెడ్డి పైన దుష్ప్రచారం చేస్తున్నాడు రఘునందన్ రావు. గ్లోబల్ ప్రచారం చేసి గెలవడం రఘునందన్ రావుకు అలవాటు. వెంకట్రామిరెడ్డి పైన ఒక దొంగ వీడియో క్రియేట్ చేసి ఆయన పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో బిజెపి వాళ్లు మరింత ఫేక్ వీడియోలు తయారు చేసే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు ప్రజలు నమ్మవద్దని అన్నారు.

## మలక్ పేటలో
# మే డే వేడుకలు

**హైదరాబాద్** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జాతీయ భవన నిర్మాణ సేవా సంఘము నేతలు మలక్పేట్ అధ్యక్షులు దేవర పల్లి శ్రీనివాస్.,రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి కార్మిక యూనియన్ జెండా ఆవిష్కరించారు. కార్మికులకు బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం జరిపిన పోరాటాల్లో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమని మదన్ బాబు,బిసి సంఘము జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ అన్నారు.కార్యక్రమం లో అనంతయ్య ముఖ్య అతిధి గా పాల్గోన్నారు.

## ఒక్కసారి మాట ఇస్తే మాట మీద
## నిలబడే వ్యక్తులం మేము

**నెల్లూరు** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ కొడవలూరు మండలం రామన్నపాలెం కొత్తూరు పాతూరు గ్రామాల్లో ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రశాంతి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఒక్కసారి మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తులమని ఓటు వేయించుకొని మాట తప్పే వ్యక్తులను కాదని అన్ని విధాల గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నిన్నటి వరకు ఎమ్మెల్యేగా ఉన్న ప్రసన్న కుమార్ రెడ్డి గ్రావెల్ మట్టి అమ్ముకుని 1000 కోట్ల పైన సంపాదించారని అందులో ఐదు పర్సెంట్ ఖర్చు చేస్తే అన్ని గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీహెచ్ఇఎల్ క్రీడా మైదానంలో
## నీలం మధు ముదిరాజ్ ప్రచారం

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం బీహెచ్ఇఎల్ క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్, రిటైర్మెంట్ కార్మికులు, యువతను కలిసి వారితో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ వాకింగ్ చేశారు తనకు మద్దతు తెలిపి విజయం సాధించేదిశగా పనిచేయాలని కోరారు. వాకింగ్ ట్రాక్ లు, ఇండోర్ ప్లేగ్రౌండ్స్ కోసం కృషిచేస్తానని తెలిపారు. అనంతరం క్రీడాకారులతో క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు.బీహెచ్ఈఎల్ లో నెలకొన్న సమస్యలు తీరుస్తానని తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# పొన్నం అవినీతిపరుడు

**కరీంనగర్** కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమదేవి, సోలంకి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.రాణి రుద్రమదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ఘోర ఓటమి తథ్యమని తెలిసి మంత్రి పొన్నం కాలుగాలిన పిల్లిలా మాట్లాడుతున్నరు. బండి సంజయ్ చేసిన అభివృద్ధి, పోరాటాలను చూసి ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నడు. పొన్నం ప్రభాకర్ పెద్ద అవినీతిపరుడు. ఓ ట్రావెల్స్ అధినేత నుండి రూ.కోటిన్నర విలువైన కారును తీసుకున్నది నిజం కాదా? ఎన్టీపీసీ బూడిద నుండి లంచాలు తీసుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ దే. బూడిద తీసుకెళ్లే లారీలను ఆపేసి కాంట్రాక్టర్ ను బెదిరించి తొలుత రూ.2 కోట్లు వసూలు చేసిన మాట వాస్తవం కాదా? ఆ డబ్బులు సరిపోలేదని మరో రూ.6 కోట్లు వసూలు చేసింది నిజం కాదా? ఆయనతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంట్రాక్టర్ ను బెదిరించి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీ కేరాఫ్ స్కాంగ్రెస్... 2జీ, సహారా, బొగ్గు, ఈఎస్ఐ స్కాంలతో దేశాన్ని భ్రష్టు పట్టించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చివరకు బూడిదను కూడా వదలకుండా స్కాం చేస్తున్నరంటే.. కాంగ్రెస్ నేతలు ఎంతగా దిగజారారో ప్రజలు అర్థం చేసుకోవాలి. గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని కొంతమంది కాంగ్రెస్ నేతల వద్ద డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? ఎమ్మెస్సార్ మనవడు రోహిత్ కు టిక్కెట్ ఇప్పిస్తానంటూ రూ.10 కోట్లదాకా ఖర్చు పెట్టించింది వాస్తవం కాదా? కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ ఇచ్చినందుకు వెలిచాల రాజేందర్ వద్ద రూ.కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? గ్రానైట్ లీజు పేరుతో క్వారీ యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచి పెట్టింది నిజం కాదా? మంత్రి పొన్నం అవినీతి ఆరోపణలు, వ్యవహారశైలిని చూసి కాంగ్రెస్ నేతలే అసహ్యించుకుంటున్నారు. చివరకు నాటి మంత్రి గంగులతో నీకు లాలూచీ ఉన్న మాట వాస్తవం కాదా ? గంగుల వద్ద రూ. 5 కోట్లు తీసుకుని హుస్నాబాద్ కు పారిపోయిన మాట నిజం కాదా ? చివరకు జర్నలిస్టులకు బీపీఎల్ కోటా ఇచ్చిన భూములపై కన్నేసి లేని వివాదాన్ని సృష్టించి విలేకరుల పొట్టకొడుతున్న మాట నిజం కాదా? ఎవరు దొరికితే వాళ్లకు గుండు కొట్టి దోచుకోవడమే పొన్నం ప్రభాకర్ పనని అన్నారు.ఎన్ఎస్ యూఐ నాయకుడిగా ఉంటూ ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు సాగిలపడి డబ్బులు దండుకుని విద్యార్థి ఉద్యమాలను నీరుగార్చిన చరిత్ర పొన్నం ప్రభాకర్ దే. అవినీతి మరకలన్నీ అంటించుకుని అవినీతికి పాల్పడుతూ, ప్రకృతి సంపదను దోచుకుని క్విడ్ ప్రో క్రో చేస్తున్న మీరా బండి సంజయ్ గురించి మాట్లాడేది? పొన్నం ప్రభాకర్ తన స్వార్థం కోసం కాంగ్రెస్ ను కూడా తాకట్టే పెట్టిన ఘనుడు. బూడిద స్కాంపై అవసరమైతే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అవసరమైతే సీబీఐకి లేఖ రాస్తాం.

బీజేపీ వార్ వన్ సైడ్... నార్త్ లో క్లీన్ స్వీప్ చేయబోతొంది. సౌత్ లోనూ మెజారిటీ స్థానాలు గెలవడం తథ్యం. బీజేపీకి భయపడే అమేథి నుండి కేరళలోని వయనాడ్ కు పారిపోయిన చరిత్ర రాహుల్ గాంధీదే. రిజర్వేషన్లపై ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న నీచమైన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఆయన పార్థివ దేహాన్ని కూడా ఢిల్లీలో ఉంచుకుండా తరలించిన పార్టీ కాంగ్రెసని అన్నారు.ఎస్.కుమార్ మాట్లాడుతూ బీజేపీ బంపర్ మెజారిటీతో అత్యధిక సీట్లు గెల్చుకోవడం తథ్యమని అన్ని సర్వేలు తేల్చడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్నారు. రిజర్వేషన్లను రద్దు చేస్తారనడం కాంగ్రెస్ మతిలేని ఆరోపణలు. 54 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచింది. మోదీ అధికారంలోకి రాకముందు 18 వేల గ్రామాలకు కరెంట్ సహా కనీస సౌకర్యాల్లేక చీకట్లోనే మగ్గుతున్నా పట్టించుకోలేదు. మోదీ ప్రధాన అయ్యాక ఆయా గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించడంతోపాటు అభివృద్ధి పనులతో అక్కడి ప్రజల ముఖాల్లో వెలుగులు నింపారని అన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని
# మరింత బలోపేతం చేయాలి!

### - ఏ.ఐ.టి.యు.సి. నేతల పిలుపు!



**తాడేపల్లిగూడెం :** కార్మిక సమస్యలు దేశ రాజకీయ అజెండా లోకి రావాలంటే కార్మికోద్యమాన్ని మరింత బలంగా రూపొందించాలని , నిరంతర పోరాటాలు సాగించాలని ఎఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపు ఇచ్చారు.మేడే సందర్భంగా ఏఐటీయూసీ తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత గణేష్ మిల్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ మేడపై జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ఎన్నికలవేళ పాలక పక్షాల నేతలు వ్యక్తిగత దూషణలతో , కుల మత , ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని , కార్మిక సమస్యలు చర్చకు రావడం లేదని డి. సోమసుందర్ ఆవేదన వ్యక్తం చేశారు . ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్మిక హక్కులపై వివిధ రాజకీయ పక్షాల నేతలను కార్మికులు నిలదీసి ప్రశ్నించాలని అన్నారు. చెమటను ,రక్తాన్ని చిందించి సంపదను సృష్టిస్తున్న శ్రామికుల , కష్టజీవుల జీవితాలను మెరుగుపరచడానికి ఇప్పుడైనా పాలకవర్గాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు . కార్మికుల హక్కులు , సంక్షేమం , బిడ్డల భవిష్యత్తు కాపాడుకోవడానికి పోరాటం తప్ప వేరే మార్గం లేదని డి. సోమసుందర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును కాపాడుకోవడానికి , అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకు, సమాన పనికి సమానవేతనం సాధనకు పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టడానికి కార్మికవర్గం సంసిద్ధం కావాలని డి. సోమసుందర్ పిలుపు ఇచ్చారు ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటం నుండి మేడే ఒక అంతర్జాతీయ ఉద్యమస్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. గత 138 ఏళ్ళుగా కార్మికోద్యమం సాధించుకున్న అనేక హక్కులను నేటి పాలకవర్గాలు హరిస్తున్నాయని , రాజ్యాంగ హక్కులను కూడా కాలరాస్తున్నాయని అన్నారు. కార్మిక సంఘాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ న్యాయవాది కే.మణిరాజు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం న్యాయస్థానాలలో దరఖాస్తు చేయడం ద్వారా ఉచిత న్యాయసేవలను పొందవచ్చునని తెలిపారు. కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాల చెల్లింపులు , యాజమానుల వేధింపులు, చట్టాల అమలు వంటి సమస్యలను లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ కోసం కార్మికవర్గం పోరాటాలు సాగించాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయడం , పి.ఎఫ్, ఈ.ఎస్ ఐ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పోరాడుతుందని తెలిపారు. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రులలో కనీసవేతనాలు అమలు చేయాలని , సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల గత ఐదేళ్లుగా భవన నిర్మాణరంగం పూర్తిగా దెబ్బ తిన్నదని , కరోనా బారిన పడిన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోలేదని , వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం అయ్యిందని అన్నారు. ఎఐటీయుసీ ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికులు పోరాటం చేయాలని అన్నారు. ఏ .ఐ టి యు.సి. ఏరియా కమిటీ నాయకుడు మందలపర్తి హరీష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలిరాతి ఆదినారాయణ , ఏరియా కమిటీ గౌరవాధ్యక్షుడు బోడపాటి నాగేశ్వరరావు , కార్యనిర్వహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, ఏరియా కమిటీ కార్యదర్శి అత్తిలి బాబీ, మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మేళం నాగరాజు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడమంచిలి ముత్యం , అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్తిశెట్టి అప్పలరాజు, ఎస్.డబ్ల్యూ.సి. అండ్ ఆదర్ గోడౌన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మాదాసు సత్యనారాయణ , సి.డబ్ల్యూ.సి. గోడౌన్ లేబర్ యూనియన్ కార్యదర్శి గోకా నాగరాజు, తదితరులు మాట్లాడారు.

## గెలుస్తే కేంద్రమంత్రినవుతా..
# ప్రత్యేక హోదా సాధిస్తా

**బద్వేల్** బద్వేల్ నియోజక వర్గం, పోరు మామిళ్ల మండలాల్లో బహిరంగ సభ వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడారు. కడప ఎంపీగా అనాడు వైఎస్సార్ కూడా పని చేశాడు. వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచాడు. వైఎస్ వివేకా ను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి. హత్య జరిగినప్పుడు మాక్కూడా ఈ విషయం తెలియదు. సిబిఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. అన్ని ఆధారాలు అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని చెప్తున్నాయి. 40కోట్ల డీల్ మాట్లాడి హత్యకు ప్లాన్ చేశారని అన్నారు. మొబైల్ రికార్డ్స్,గూగుల్ లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయి. అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నాడు. అవినాష్ రెడ్డికి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సిబిఐ కి సహకరించకుండా అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారు. ఇది అన్యాయం,అధర్మం. నా గుండెలో దమ్ముంది. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్న మళ్ళీ నిందితుడికి ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం. అన్యాయాన్ని ఎదురించడానికే పోటీ. మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారా ? కడప గడ్డ ప్రజలు ఆలోచన చేయాలి.

నేను పుట్టింది ఇక్కడే...ఇది నా గడ్డ. ఇక్కడే ఉంట..ప్రజలు సేవ చేస్తా. కడప ఎంపీ గా గెలిపిస్తే ..కేంద్రంలో మంత్రిని కూడా అవుతా. ప్రత్యేక హోదా సాదించుకొని వస్తా. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు ఎక్కడ లేదు . పంట నష్టపరిహారం అని మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం చేశాడు. నిరుద్యోగ బిడ్డలను దారుణంగా మోసం చేశాడు. 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అన్నాడు.. అధికారం అనుభవించి ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇవ్వాల్టి కి రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాలీగా ఉన్నాయని అన్నారు.

# కార్మికుల హక్కులు ఎర్రజెండా తోటే సాధ్యం



**నెక్కొండ మే 1** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )నెక్కొండ మండల శాఖ మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి( సిఐటియు )జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం మన ప్రేమికుడు సమ్మయ్య సహకారంతో పంచాయతీ ఆవరణలో కానుగ మొక్క నాటడం జరిగినది చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం ప్రాణాలర్పించిన రోజు మేడే అని గత 138 సంవత్సరాలకు పూర్వమే కార్మికులు శ్రమదోపిడికి గురవుతూ పనికి తగ్గ వేతనం లేని సమయం 18 గంటల పని విధానం తీవ్ర ఒత్తిడి తట్టుకోలేక రెండు లక్షల మంది కార్మికులు ఏకమై పోరాటం చేసి తమ ప్రాణాలనులైతం లెక్కచేయకుండా రక్తంలో పడి పుట్టిన జెండా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించిన జెండాఎర్రజెండా కార్మికులకు కనీస వేతన చట్టాలు పిఎఫ్ ఈ ఎస్ఐ గ్రాట్యుటి సౌకర్యాలు చెందాలంటే పోరాటమే సరైన మార్గమని భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చింది కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అందుకు కార్మిక వర్గం అంతా మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధమై కార్మిక చట్టాలను కాపాడుకోవాలని అది సిఐటియు ఎర్ర జెండా తోటే సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో హీరో వెంకటేశ్ కూతురు
# ఎన్నికల ప్రచారం

**ఖమ్మం** ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘురామిరెడ్డి తరఫున హీరో వెంకటేశ్ కూతురు ఆశ్రిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఖమ్మం పార్లమెంట్ ప్రజలు రఘురామిరెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగ అశ్రిత రఘురాం రెడ్డి పెద్ద కోడలు అనే విషయం తెలిసిందే.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన
# జిల్లా జడ్జి



**తాడేపల్లి గూడెం** తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని జిల్లా జడ్జి ఎస్కేఎస్ భాషా ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులకు ఎంతో ఉపయోగకరమైన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే మాధవి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ సివిల్ జడ్జ్ ఎఎస్ సూర్య కిరణ్ శ్రీ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఇ అన్నమని ఫస్ట్ క్లాస్ ఎడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి అరుంధతి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దూలం వెంకట విజయకుమార్ ఉపాధ్యక్షులు కంకట శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మల్లిడి గీతారెడ్డి కోశాధికారి పి రత్నదీప్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ నారాయణస్వామి లైబ్రరీ సెక్రెటరీ ఎం శ్రీను బాబు కార్యవర్గ సభ్యులు రామకృష్ణ కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు శిరిగినీడి విజయకృష్ణ ముద్దన శ్రీనివాసరావు అరిటాకుల దశరథరామ్ డి ఎన్ వి ప్రసాద్ తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది న్యాయవాద గుమస్తాలు కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు
# ఘన స్వాగతం



**తుగ్గలి** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామానికి విచ్చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కు శభాష్ పురం రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి కు,ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓసీలకు మరియు యాదవ్ లకు తగిన న్యాయం చేస్తానని ఎమ్మెల్యే సభముఖంగా తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో ప్రజలు సంక్షేమంగా ఉన్నారని ఆమె తెలియజేశారు.ఈ రాఘవరెడ్డి, ఎం.బాల రంగారెడ్డి,ఎం.శంకర్ రెడ్డి,పి.గురుపా రెడ్డి,ఎం వేణుగోపాల్ రెడ్డి,గొల్ల శ్రీనివాసులు,గొల్ల ధనుంజయ,గొల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో
# దానం ప్రచారం



**సికింద్రాబాద్** సికింద్రాబాద్ నియోజక వర్గం అడ్డగుట్ట డివిజన్ ప్రాంతంలో యింటి యింటికీ కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తూ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సికింద్రాబాద్ ఇంచార్జి ఆడం సంతోష్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ ,యువకులు,కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు , మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఢిల్లీ సుల్తానులకు భయపడను

భారతదేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని దేశం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాసినట్లు గుర్తు చేశారు. దళితులకు దురదృష్టవశాత్తు సమాన హక్కులు ఇచ్చారని ఆయన రాశారని పేర్కొన్నారు. 10 ఏళ్ల తర్వాత రిజర్వేషన్లు తొలగించాలని సూచించారని ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రిజర్వేషన్లు రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బీసీలకు 27శాతం రిజర్వేషన్లకు మండల్ కమిషన్ సిఫారసు చేసినప్పుడు బీజేపీ ఉద్యమం చేసిందని రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీ రిజర్వేషన్లు సమ్మతమేనని 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా మార్చకూడదా అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దు కోసమే ఉపయోగపడతాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా తనను బెదిరించే ప్రయత్నం విరమించుకోవాలని వాళ్ల ముందు లొంగిపోతానని ఆ ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో తనకు అర్థం కావట్లేదని రేవంత్ రెడ్డి అన్నారు.

# కేసీఆర్‌కు ఈసీ షాక్

కేసీఆర్ వివరణపై సంతృప్తి చెందని ఎన్నికల సంఘం చివరకు కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై రెండు రోజుల పాటు నిషేధం విధించింది.కేసీఆర్ ఎన్నికల ప్రచారం మీద ఎన్నికల సంఘం విధించిన ఈ నిషేధం, మే ఒకటో తేదీ అంటే.. నిన్న రాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. మే ఒకటో తేదీ రాత్రి 8 గంటల నుంచి మే మూడో తేదీ రాత్రి 8 గంటల వరకూ నిషేధం అమల్లో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఎన్నికల ప్రవర్తనావళి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ వ్యాఖ్యలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా ఉన్నాయనే అభిప్రాయంతో కేంద్ర ఎన్నికల సంఘం ఈ చర్యలు తీసుకుంది. మరోవైపు ప్రస్తుతం బస్సుయాత్ర నిర్వహిస్తున్న కేసీఆర్ అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. సూటి విమర్శలతో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల సంఘం నిషేధంతో కేసీఆర్ రెండురోజుల పాటు ఎన్నికల ప్రచారానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారం కీలక దశకు చేరుకున్న సమయంలో ఈసీ తీసుకున్న నిర్ణయం బీఆర్ఎస్‌కు కాస్త ఇబ్బందికరమేనని చెప్పొచ్చు. ఎన్నికల ప్రచారం మే11వ తేదీ సాయంత్రంతో ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో పోలింగ్ తేదీ గడువు సమీపిస్తున్న తరుణంలో కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయం బీఆర్ఎస్ శ్రేణులకు షాక్ అనే చెప్పొచ్చు.

# హస్తం గూటికి ఇంద్రకరణ్ రెడ్డి

జరిగిపోయింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాజీనామా పత్రాన్ని పంపించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ మారతారనే ప్రచారం కొన్ని రోజులుగా జరుగుతూనే ఉంది. ఇటీవల ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ అధిష్టానం ఇంద్రకరణ్ రెడ్డితో మంతనాలు జరిపింది. అంతేకాకుండా ఇంద్రకరణ్ రెడ్డి అన్న చనిపోవడంతో పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఆ సమయంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరికపై చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.

అందుకు ఇంద్రకరణ్ రెడ్డి సానుకూలంగా స్పందించి కాంగ్రెస్‌లో చేరేందుకు అంగీకరించినట్టు ఆయన సన్నిహితులు ఇప్పటికే పేర్కొంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే తన అనుచరులతో ఇంద్రకరణ్ రెడ్డి సమావేశం కూడా అయ్యారు.ఈ క్రమంలోనే బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి లేఖను కేసీఆర్‌కు పంపించారు. ఆ తర్వాత కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. ఇక గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నుంచి పోటీ చేసిన ఇంద్రకరణ్ రెడ్డి బీజేపీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. 2014 ఎన్నికల్లో నిర్మల్ నుంచి బీఎస్పీ ఎమ్మెల్యేగా గెలిచిన ఇంద్రకరణ్ రెడ్డి.. ఆ వెంటనే అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరి ఏకంగా దేవాదాయ శాఖ మంత్రి అయ్యారు. ఆ తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ నిర్మల్ నుంచి గెలిచిన ఇంద్రకరణ్ రెడ్డి మరోసారి మంత్రి పదవి చేపట్టారు.

# డేంజర్ జోన్‌లో తెలంగాణ

వడగాలుల నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుంచి 3:00 గంటల మధ్య ఎండలో బయటికి రాకుండా ఉండాలని తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలకు దూరంగా ఉండాలని డిపార్ట్‌మెంట్ ప్రజలను కోరింది. ఎందుకంటే అవి ఎక్కువ శరీర ద్రవాలను కోల్పోవటానికి లేదా కడుపు తిమ్మిరికి కారణం కావచ్చు. శిశువులు, చిన్నపిల్లలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, గర్భిణీ స్త్రీలు, మానసిక వ్యాధులు లేదా శారీరకంగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వడ దెబ్బ తగలకుండా చూసుకోవాలని చెబుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో మే 5 వరకు వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. మే 2న ఈశాన్య రాష్ట్రాలైన నాగలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# వివేకా హత్యకు రూ.40 కోట్ల డీల్

పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని సీఎం జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా చేసి అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారని మండిపడ్డారు. ఇది అన్యాయం, అధర్మం అని, తాను వైఎస్సార్ బిడ్డను కనుక నిజం కోసం పోరాడతానని స్పష్టం చేశారు. గతంలో కడప ఎంపీగా వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్), వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచి సేవలు అందించారు. ఇప్పుడు వారి దారిలో నడవాలని వైఎస్సార్ బిడ్డనైన తాను కడప ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు షర్మిల.

### నిందితుడికి ఎంపీ సీటు ఇవ్వడం అన్యాయం

గతంలో ఏం జరిగిందో తెలియక అవినాష్ రెడ్డికి టికెట్ ఇచ్చినట్లయితే, ఇప్పుడు బాబాయ్ వివేకా హత్య కేసుతో సంబంధం ఉందని తెలిసినా ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం అన్నారు. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్నానని, మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారా ? అని ప్రజల్ని ఆలోచించుకోవాలన్నారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చాను. ఇక్కడే ఉంటు, ప్రజలకు సేవ చేస్తాను. కడప ఎంపీగా తనను గెలిపిస్తే కేంద్రం మంత్రిని కూడా అయి- ప్రత్యేక హెూదా సాధించుకొని వస్తానని షర్మిల హామీ ఇచ్చారు.

### జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు.?

ఏపీ సీఎం జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ఆయన ఆశయాలను ఒక్కటైనా అమలు చేశాడా ? అని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ కొడుకు అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడు, వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ, నేడు ఏపీలో అప్పు లేని రైతు ఎక్కడ లేడు అని విమర్శించారు. పంట నష్టపరిహారం అని జగన్ మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం, 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు.

### సీఎం జగన్‌కు షర్మిల లేఖ

మరోవైపు నవ సందేహాలకు సమాధానం కోరుతూ జగన్ కు షర్మిల రాసిన లేఖ ఏపీ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించడం, 28 పథకాలు రద్దు చేయడం, సాగు భూమినిచ్చే కార్యక్రమం నిలిపివేయడం, ఎస్సీ, ఎస్టీ పునరావాస కార్యక్రమంలో ఎందుకు నిలిచిపోయింది,
విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తొలగించారు, దళిత గిరిజన సిట్టింగ్ లకు ఈసారి సీట్లు ఎందుకు ఇవ్వలేదు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరగడం వైసీపీ వివక్ష అని, దళిత డ్రైవర్ ను హత్య చేసి ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేస్తే ఎందుకు సమర్థించారు, స్టడీ సర్కిల్స్ కు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ఇలా నవ సందేహాలకు సమాధానం చెప్పాలని సీఎం జగన్ కు షర్మిల లేఖ రాయడం తెలిసిందే.

# సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావని అర్థమైంది

ఏ స్థాయిలో ఉండేదో అని వ్యాఖ్యానించారు. సైకో వచ్చి మొత్తం నాశనం చేశాడని మండిపడ్డారు. నేను క్రియేట్ చేసిన రికార్డులను నేను బద్దలు కొట్టాలనేది నా సంకల్పం అని చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాదులో అవుటర్ రింగ్ రోడ్డు 163 కిలోమీటర్లు అయితే, అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు 185 కిలోమీటర్లు అని వెల్లడించారు. చిలకలూరిపేట వరకు అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు వెళ్లేదని వివరించారు. అటు విజయవాడ అవతల హనుమాన్ జంక్షన్ వరకు వెళ్లేదని తెలిపారు."ఈ దుర్మార్గుడు వచ్చి నా కలలన్నీ విధ్వంసం చేశాడు, అదీ నా బాధ. ఏ నాయకుడైనా నమ్మకం కోల్పోతే మనుగడ సాగించలేడు. నా మీద నమ్మకంతో నేను ఇచ్చిన పిలుపుతో రైతులు భూములు ఇచ్చారు. ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా 35 వేల ఎకరాలతో రాజధాని ప్రారంభించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఇక్కడుండే వారిని అడుగుతున్నా 2019లో మీ భూమి విలువ ఎంత? ఇప్పుడు ఎంత? మీ ఇంటి బాడుగలకు ఏమైనా డిమాండ్ ఉందా? అమరావతి రాజధాని కావాలా, వద్దా? అమరావతి మాత్రం కావాలి ఓటు మాత్రం వేయం, మళ్లీ డబ్బులిస్తే సైకోకు ఓటు వేస్తాం అంతేనా మీ ఆలోచన? మీకు రోషం ఉందా, లేదా? కోపం ఉందా, లేదా? ఒక్క అమరావతి మాత్రమే కాదు, ఇంకా ఏం నష్టపోయారో అర్థమైందా? ఇంకా వైసీపీ వాళ్లు ఇక్కడ తిరుగుతున్నారు.. ఇవాళ చూపించిన హుషారును వాళ్ల ముందు కూడా చూపించి ఇక మీరు ఇక్కడికి రావొద్దని చెప్పండి.ముస్లిం సోదరులు కూడా ఆలోచించాలి. నేనేమీ బీజేపీతో కొత్తగా కలవలేదు. 2014లోనే బీజేపీతో కలిశాను. హైదరాబాదులో ఉర్దూ యూనివర్సిటీ, హజ్ హౌస్ ఏర్పాటు చేశాం. అప్పుడే ముస్లింలకు ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా తీసుకువచ్చాం. మళ్లీ ఇక్కడ కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, విజయవాడ, కడపలో హజ్ హౌస్ లు నిర్మించాం. దుల్హన్, విదేశీ విద్య పథకం, ఇమామ్ లు, మౌజమ్ లకు గౌరవవేతనం ఇచ్చిన పార్టీ టీడీపీ. మసీదులకు ఆర్థికసాయం చేశాం. ఏ ఒక్క ముస్లిం సోదరుడికైనా ఇబ్బంది కలిగిందా? ముస్లింల 4 శాతం రిజర్వేషన్లకు ఇబ్బంది కలిగితే, సుప్రీంకోర్టులో న్యాయవాదులను ఏర్పాటు చేసి పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. టీడీపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని ఈ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడు, మసీదులు కూలిపోతాయట. నా పాలనలో ఏ ఒక్క ముస్లిం సోదరుడికైనా చిన్న ఇబ్బంది కలిగిందా?ఈ గుంటూరు, అమరావతి, విజయవాడ ప్రాంతాల్లో ముస్లింలు ఎక్కువమంది ఉన్నారు. అలాంటిది రాజధానిని ఇక్కడ్నించి విశాఖకు తీసుకెళుతున్నాడు. దీన్నిబట్టి ముస్లింలపై ఈ ముఖ్యమంత్రికి ఎంత అభిమానం ఉందో తెలుస్తోంది. ఒక్క మసీదుకైనా సాయం చేశాడా? నేను మీటింగులు పెట్టి తిడితే, అప్పుడు ఇమామ్ లు, మౌజన్లకు రూ.5 వేలు, రూ.3 వేలు ఇచ్చిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఇప్పుడు స్పష్టంగా హామీ ఇస్తున్నా ముస్లింలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చే విధానానికి శ్రీకారం చుడతాం. ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరిస్థాన్ లకు స్థలాలు కేటాయిస్తాం. హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1 లక్ష ఆర్థికసాయం చేస్తాం. నూర్ బాషా కార్పొరేషన్ పెట్టి ఏడాదికి రూ.100 కోట్లు కేటాయిస్తాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు వడ్డీలేని రుణాలు ఇస్తాం. ఇమామ్ లకు, మౌజన్లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం అందిస్తాం. ఇమామ్ లను ప్రభుత్వ ఖ్వాజీలుగా నియమిస్తాం. మసీదులకు ప్రతి నెలా రూ.5 వేలు ఆర్థికసాయం అందిస్తాం. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కాపాడతాం" అని చంద్రబాబు వివరించారు.

# తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక స్థానానికి 17 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు చెప్పారు. ఒక్క బ్యాలెట్ యూనిట్‌లో 15 మంది అభ్యర్థులను పెట్టడానికి అవకాశం ఉదన్నారు. మూడు బ్యాలెట్ యూనిట్‌లు అవసరం పడేవి 7, రెండు ఉపయోగపడేది - 9 పార్లమెంట్ సెగ్మెంట్లు ఉన్నట్లు చెప్పారు. 1 లక్షా 5 వేల బ్యాలెట్ యూనిట్‌లు అవసరం పడుతున్నాయిని అదనంగా 35 వేలు ఉంచామన్నారు. 15,970 సర్వీస్ ఓటర్లు ఉన్నారని వాళ్ల కోసం ఎలక్ట్రానిక్ మిషన్లు ఉన్నాయన్నారు. మే 3 నుంచి ఈవీఎంల కమిషనింగ్ స్టార్ట్ అవుతుందని మే 6వ తేదీ వరకు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.ఎన్నికల్లో దాదాపు 2 లక్షల 95 వేల మంది అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. 60 వేల పోలీస్, 20 వేల ఇతర రాష్ట్రాల దళాలు అందుబాటులో ఉంటాయన్నారు. 1950 టోల్ ఫ్రీ, వెబ్ బేస్ , %జ% - విజిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చనని అన్నారు. రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. తొలిసారి ఓటర్లు 9.20 లక్షలుగా వెల్లడించారు. 2 లక్షల 45 వేల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేశారన్నారు. హెూం ఓటింగ్ కోసం 24,974 మంది అప్లయ్ చేసుకున్నారని చెప్పారు. హెూం ఓటింగ్ అప్లై చేసిన వాళ్లు ఇంటి దగ్గర అందుబాటులో ఉండాలన్నారు. ప్రస్తుతం పోలింగ్ సాయంత్రం 5 వరకు ఉండగా.. సమయాన్ని పెంచడానికి పొలిటికల్ పార్టీల కోరిక మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపామన్నారు.అయితే పైనుంచి ఇంకా క్లారిటీ రాలేదన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయాన్ని పెంచాలని పార్టీలు డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 13 జరిగే పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇక ఇప్పటి వరకు రూ. 81 కోట్ల నగదు, రూ.46 కోట్ల విలువైన లిక్కర్ , రూ.26 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసి 7,185 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# దిశ కేసులో పోలీసులపై చర్యలొద్దు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ సమీపంలో జరిగిన దిశ అత్యాచారం, హత్య కేసు తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసింది. ఈ కేసులోని నలుగురు నిందితులను పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ హైకోర్టు సంచలన ఉత్తర్వులు వెలువరించింది. దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసులో పోలీసులకు ఊరట కల్పించింది. దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌కు సంబంధించి సిర్పూర్కర్ కమిషన్ ఇచ్చిన నివేదిక సరిగా లేదని పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా తాజాగా ఈ మేరకు తీర్పును వెలువరించింది. దిశ నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన ఘటనకు సంబంధించి విచారణ జరిపేందుకు నియమించిన సిర్పూర్కర్ కమిషన్ విచారణ తర్వాత పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని నివేదిక ఇచ్చింది. అయితే సిర్పూర్కర్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ ఏడుగురు పోలీస్ అధికారులతోపాటు షాద్ నగర్ తహసిల్దార్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి స్టే విధించారు. దీంతో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న పోలీసులకు ఊరట లభించింది. దిశా నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన ఘటనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు సిర్పూర్ కమిషన్‌ను నియమించింది. దీంతో రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో పర్యటించిన సిర్పూర్ కమిషన్ పలువురిని విచారించింది. విచారణ పూర్తి చేసిన సిర్పూర్ కమిషన్ చివరికి దిశా నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించింది. పోలీసు అధికారులపై హత్యానేరం కింద కేసులు నమోదు చేసి విచారణ జరపాచాలని పేర్కొంది. అయితే సిర్పూర్కర్ కమిషన్ ఇచ్చున నివేదిక సరిగా లేదంటూ హైకోర్టులో పోలీసు అధికారులు పిటిషన్ వేశారు.

# జగన్ భూములు ఇస్తాడు కానీ లాక్కోడు

ఆరోపించారు. ల్యాండ్ అండ్ టైటిల్ యాక్ట్ పై చంద్రబాబు అండ్ కో ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారని దీని ద్వారా ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదని ప్రకటించారు. ఎవరి భూమిపై వారికే హక్కు ఉంటుందని తెలిపారు. వందేళ్ల కిందట సమగ్ర భూసర్వే చేశారని మళ్లీ ఇప్పటి వరకూ చేయలేదన్నారు. అందుకే ప్రతీ గ్రామంలో భూ వివాదాలు ఉన్నాయన్నారు. సమగ్ర సర్వే ద్వారా ఎవరి భూమి వారికి అచ్చేందుకు సమగ్ర సర్వే పథకాన్ని తెచ్చామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ఎవరి భూమిపై వారికి సంపూర్ణ హక్కులు వస్తాయన్నారు. ఈ చట్టం పేరు చెప్పుకుని జగన్ భూములు లాక్కుంటాడని ప్రచారం చేస్తున్నారని..జగన్ భూములు ఇచ్చే వాడే కానీ లాక్కునేవాడు కాదని ప్రజలకు తెలుసన్నారు.

ఈ చట్టంపై ప్రజలందరికీ కాల్స్ చేస్తూ మెసెజ్ పెడుతూ భయభ్రాంతాలకు గురి చేస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాయాల్లో పదిహేను వేల మంది సర్వేయర్లను పెట్టామని గుర్తు చేశారు. ఈ సర్వే చేయక ముందు భూమి అమ్మాలన్నా కొనాలన్నా అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేకుండా లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని అన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఆయన పేరు చెబితే ఒక్క మంచిపనైనా గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అమలు చేయడం లేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు రెండు రోజుల కిందట ప్రకటించారు. అయితే ఇది చాలా మంచి పథకమని కొనసాగుతోంన్నట్లుగా సీఎం జగన్ ప్రసంగించడంతో అయోమయం ఏర్పడింది. భూమి సర్వే చేసి ఇస్తే ఓకే కానీ అసలు భూములపై వివాదాలు పుట్టించి అధికారులు, ప్రభుత్వంపై కుమ్మక్కయి భూములను లాగేసుకునే ముఠాలు ఉన్నాయని జరుగుతున్న ప్రచారంతోనే రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ సారి చట్టం అమలు కావడం లేదని మరోసారి అమలవుతోందని ప్రకటనలు చేయడం ద్వారా రైతుల్లో గందరగోళం ఏర్పడుతోంది.

# ఢిల్లీలో బాంబు బెదిరింపులతో అలజడి

అప్రమత్తమైన యాజమాన్యాలు విద్యార్థులను బయటకు పంపి, పోలీసులకు సమాచారం అందించాయి. రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ, నొయిడాలోని 60కిపైగా పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్టు తెలుస్తోంది. చాణక్యపురిలోని సంస్కృతి స్కూల్, మయూర్ విహార్‌లోని మథర్ మేరీ స్కూల్, ద్వారకాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి తొలుత ఈ మెయిల్స్ వచ్చాయి. ఆ తరవాత వరుసగా మిగతా పాఠశాలలకు ఆగంతకులు బెదిరింపు మెయిల్స్ పంపారు. మదర్ మేరీ స్కూల్‌లో పరీక్ష జరుగుతుండగా మెయిల్ రావడం కలకలం రేపింది. వెంటనే పరీక్షను రద్దు చేసిన యాజమాన్యం విద్యార్థులను ఖాళీ చేయించింది. ఢిల్లీ పోలీస్ అధికార ప్రతినిధి సుమన్ నాల్వా మాట్లాడుతూ బాంబు బెదిరింపుల మెయిల్స్ వచ్చిన అన్ని పాఠశాలల్లోనూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని తెలిపారు. ఇప్పటి వరకూ ఎటువంటి అనుమానిత పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని ఆయన చెప్పారు. మెయిల్ పంపిన ఐపీ అడ్రస్‌ను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని, ఎవరు పంపారనేది ఇప్పటి వరకూ తెలియరాలేదని చెప్పారు.'ఇది దుర్మార్గం భయాందోళనలను వ్యాప్తి చేయడానికి అన్ని పాఠశాలలకు ఇంత పెద్ద ఎత్తున మెయిల్ పంపారు. సైబర్ సెల్ యూనిట్ కూడా ఈ-మెయిల్, ఐపీ అడ్రస్‌ను ట్రేస్ చేయడానికి ప్రయత్నిస్తోంది' అని పోలీసులు తెలిపారు. మొత్తం 60 పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్టు పేర్కొన్నారు. బాంబులు పెట్టామని బెదిరించారని చెప్పారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తల్లిదండ్రులకు పంపిన మెయిల్‌లో 'విద్యార్థుల భద్రత, వారి రక్షణకు ముప్పు కలిగించే ఈ-మెయిల్ వచ్చింది ముందజాగ్రత్త చర్యగా మీకు తెలియజేస్తూ మేము వెంటనే విద్యార్థులను ఇంటికి తిరిగి పంపుతున్నాం' అని పేర్కొంది. బెదిరింపుల వచ్చిన స్కూళ్లలో బాంబు డిటెక్టివ్ బృందాలు, పేలుడు పదార్థాల నిర్వీర్య దళాలతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్

**ఆళ్లగడ్డ** రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సాధారణ తనిఖీలలో భాగంగా అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ ఆళ్లగడ్డ పట్టణంలోని సెబ్ స్టేషన్ తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల దృష్ట్యా ఆళ్లగడ్డ సెబ్ పరిధిలోగల మండలాలలో నాటు సారా, బెల్టు షాపుల నిర్వహణ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ సెబ్ సీఐ చంద్రమణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఉయ్యూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధ్యాపకుల దాష్టికం

- తెలుగులో మాట్లాడిందని కంటి చూపు కోల్పోయే విధంగా దండించిన టీచర్లు
- పోలీసులు ఆశ్రయించిన విద్యార్థిని పేరెంట్స్ ..
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ఉయ్యూరు మండలం ఉయ్యూరు పట్నంలోని కాటు రోడ్ లో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శీలం రెజీనా అనే చిన్నారి మూడో తరగతి చదువుతుంది. స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ కు రెజీనా అమ్మమ్మ మిరపల పార్వతి స్కూల్లో ఫ్యాకల్టీ సరిగా లేదని విద్యా బోధన కూడా సరైన రీతిలో లేదంటూ కంప్లైంట్ చేయడంతో పాఠశాలలోని అధ్యాపకులు రెజీనా పైన కక్ష పెంచుకున్నారు. అప్పటినుండి రెజీనాను సాక్సులు వేసుకు రాలేదని, జడకు రిబ్బన్లు కట్టుకు రాలేదని ఇలా రకరకాల కారణాలతో కొట్టేవారు. ఇదే క్రమంలో ఒకరోజు తెలుగులో మాట్లాడిందని స్కూల్ అధ్యాపకురాలు గౌతమి రెజీనాను విచక్షణ రహితంగా కొట్టింది. రెజీనాకు కంటి పైన తీవ్రమైన గాయమైంది. టీచర్ కొట్టడం వల్ల గాయమైందనే విషయాన్ని రెజీనా ఇంట్లో చెప్పలేదు. రెజీనాను ట్రీట్మెంట్ కోసం హాస్పటల్ తీసుకువెళ్లగా డాక్టర్లు ఆమె కంటి పైన బలంగా తగలడం వల్ల కంటిలో సమస్య వచ్చి చూపు మందగించిందని తేల్చి చెప్పారు.

ఇదే విషయాన్ని అమ్మమ్మ శివ పార్వతి రెజీనాను అడగగా ఈ విషయం ఇంట్లో చెబితే చంపేస్తానంటూ గౌతమి టీచర్ బెదిరించింది అంటూ భయపడుతూ చెప్పింది. వెంటనే రెజీనా అమ్మమ్మ శివ పార్వతి ఈ విషయాన్ని లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నించగా వారు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇష్టమైతే చదివించండి లేకపోతే తీసుకెళ్లిపోండి మేమింతే అని సమాధానం చెప్పారు. దీంతో శివపార్వతి పోలీసులను ఆశ్రయించి చిన్నారి పైన దాడి చేసిన గౌతమి దానికి సహకరించిన స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేశారు. తమకు ఎక్కడ సరైన న్యాయం జరగకపోవడంతో శివపార్వతి మీడియాను ఆశ్రయించారు. చిన్నారి కంటి పైన కోట్టి ఆమె కంటి చూపు కోల్పోతుందన్న నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డాక్టర్లు ఇప్పటికే రెండుసార్లు చికిత్స అందించారని ఆపరేషన్ చేయాలని సూచించారని అయినా రెజీనా కంటిచూపు ఎంత మేర మెరుగవుతుందో తెలియడం లేదంటూ ఆవేదన చెందింది.

# పులివెందుల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

**కడప** పులివెందుల పట్టణ పరిధిలో కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. పూల అంగళ్ళ సర్కిల్ నుండి వేంకటేశ్వర స్వామి గుడి మీదుగా పాత బస్టాండ్ వరకు కేంద్ర మరియు రాష్ట్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ సీఐ శంకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సురేష్ రెడ్డి, సిఐ శ్రీనివాస నాయక్, పులివెందుల యస్. ఐ అరుణ్ రెడ్డి, తొండూరు యస్.ఐ లక్ష్మీనారాయణ, వేముల యస్.ఐ ధనుంజయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా కండక్టర్‌పై మహిల దాడి

**హుస్నాబాద్** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఆర్టీసీ బస్సులో మహిళా కండక్టర్ పై ఓ మహిళా ప్రయాణికురాలు చేయిచేసుకుంది. బస్సులో వందమందికి పైగా ప్రయాణికులు ఉండడంతో కొంచెం ఆగండి అని అన్నందుకు మహిళ చేయి చేసుకుందని కండక్టర్ ఆరోపించింది.

# రేణుకా వ్యాఖ్యలతో గొడవ

**ఖమ్మం** కాంగ్రెస్ జిల్లా కార్యాలయం లో ఎంపీటీసీలు, జడ్పీటీసీ లతో సమావేశం జరిగింది. మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి..ముఖ్య నాయకులు పాల్గోన్నారు. సమావేశం లో గందరగోళం చెలరేగింది. రేణుకా చౌదరి మాట్లాడుతుండగా నాయకుల ఆందోళనకు దిగారు. .. మండల అధ్యక్షులు రాలేదు, పదవులు కావాలి కానీ మీటింగ్ లకు రారు అని రేణుకా చౌదరి అనడంతో నాయకులు అడ్డుకున్నారు. భట్టి, శ్రీనివాస్ రెడ్డి సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

# ఎల్లప్పుడూ అందుబాటులో వుంటా

**హైదరాబాద్** ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానని హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. చంపా పేట లోని సామ సరస్వతీ గార్డెన్ లో నియోజకవర్గం ఇంచార్జ్ సామ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరూ 13రోజుల పాటు కష్టపడి పనిచేయాలని సూచించారు. బిఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలుకు గాయమైన కూతురు జైల్లో ఉన్న మనసును నిబ్బరంగా ఉంచుకొని తెలంగాణలో ఎంపీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతు ప్రతినిత్యం ప్రజల కోసం కష్టపడుతున్న కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్త కష్టపడి గెలుపు కోసం పని చేయాలని కోరారు.ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.జైశ్రీరామ్ అని నిదానంతో బిజెపి పార్టీ నాయకులు ప్రజలను ఓటు అడుగుతున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్నా రెడ్డి. డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్ రెడ్డి. నాయకులు అజాం అలీ.మైలకోల్ మహేందర్ యాదవ్. వివిధ డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హరిహరవీరమల్లు టీజర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. టీజర్‌ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్ధానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్‌కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్‌లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కళ్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.

# ఎన్టీఆర్‌ను కలిసిన అనుపమ్ ఖేర్

## సోషల్ మీడియాలో ఫొటో షేర్



'వార్2' షూటింగ్‌తో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. దీని చిత్రీకరణ కోసం ఆయన ముంబయిలో బస చేసిన ఎన్టీఆర్ ఇటీవల అక్కడి స్టార్స్ పార్టీలోనూ ఈ హీరో సందడి చేశారు. తాజాగా సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఆయనను కలిశారు. తారక్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన అభిమాన నటుడైన జూనియర్ ఎన్టీఆర్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన పనిచేసే విధానం తనకెంతో ఇష్టమని ప్రశంసించారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పోస్ట్‌పై తారక్ స్పందించారు. 'నన్నెప్పుడూ మెచ్చుకునే మీ పనితీరు కూడా మాటలకందనిది. భవిష్యత్తు తరాలకు మీరు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని రాసుకొచ్చారు. ఈ ఫొటోను షేర్ చేస్తోన్న అభిమానులు.. 'ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోలో రానున్న చిత్రంలో అనుపమ్‌ఖేర్ నటిస్తున్నారా?' అని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరేమో 'వార్2'లో ఆయన ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం తారక్ 'దేవర'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం పాటలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమ వుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతోన్న 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్.



# బాక్ పేరుతో తెలుగులో ఆరణ్మనై-4 విడుదల




కోలీవుడ్ సీనియర్ దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం 'అరణ్మనై-4' . ఈ నెల 3న తమిళ, తెలుగు భాషల్లో విడుదల చేస్తున్నారు. తెలుగులో 'బాక్' అనే పేరు పెట్టారు. సుందర్ సి, తమన్నా, రాశీఖన్నా, రామచంద్రరాజు, కోవై సరళ, యోగిబాబు, వీటీవీ గణేళిష్ తదితరులు నటించారు. ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాల్లో హీరోయిన్ తమన్నా.. రాశీ ఖన్నా విరివిగా పాల్గొంటున్నారు. తాజాగా ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా రాశీ ఖన్నా మీడియాతో ముచ్చటిస్తూ.. ఈ కథ వినకుండానే ఈ సినిమాలో చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఆమె మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం దర్శకుడు సుందర్ నన్ను సంప్రదించి కథ వినిపించేందుకు సిద్ధమయ్యారు. కానీ నేను మాత్రం కథ వినకుండానే ఈ సినిమాలో నటించేందుకు అంగీకరించాను. నాకు ఆయనపై అంత నమ్మకం. ఆ నమ్మకంతోనే కథ వినకుండానే డేట్స్ ఇచ్చేశాను. నాకు హర్రర్ చిత్రాలంటే అమితమైన ఇష్టం. అలాంటి సినిమాల్లో షూటింగ్ పూర్తయిన తర్వాత చాలా ఎక్కువగా ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులుంటాయి. ఇందులో తమన్నా చాలా అందంగా కనిపిస్తుంది, ఆమెతో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చింది. కామెడీ సన్నివేశాల్లో నటించే సమయంలో కష్టపడ్డాను. అయినప్పటికీ సీనియర్ నటి కోవై సరళతో కలిసి హాస్య సన్నివేశాల్లో నటించడం సంతోషంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ సిరీస్‌లో వచ్చిన అన్ని సినిమాలు మంచి విజయం సాధించాయి. ఇందులో హర్రర్, కామెడీ అన్నీ కూడా ఇంకాస్త ఎక్కువగానే ఉంటాయి. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా కూడా ప్రేక్షకులని మెప్పిస్తుందని ఆశిస్తున్నాను. ఇందులో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయి. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా నచ్చుతుంది' అని అన్నారు.

# కైకేయిగా లారాదత్తా అంటూ ప్రచారం

## - రామాయణంలో అవకాశం వస్తే తప్పక నటిస్తానని వెల్లడి

బాలీవుడ్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ చిత్రంలోని నటీనటుల ఎంపికపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోయినా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా తాను కైకేయి పాత్రలో నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై బాలీవుడ్ నటి లారా దత్తా స్పందించారు. 'రామాయణ'పై వస్తోన్న చాలా రూమర్స్ నేనూ వింటున్నాను. వాటి గురించి పట్టించుకోవట్లేదు. కానీ, వాటిని వినడం నాకు ఆనందాన్నిస్తుంది. ఎందుకంటే అంత గొప్ప సినిమాలో నటించాలని అందరూ కోరుకుంటారు. అవకాశమిస్తే అందులోని చాలా పాత్రలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శూర్పణఖ, మండోదరి, కైకేయి.. వీటిల్లో ఏ పాత్ర ఇచ్చిన నేను పోషిస్తాను' అని చెప్పారు. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు జోరుగా ప్రచారమవుతోంది. ఇప్పటికే దీని చిత్రీకరణ ప్రారంభమైందని కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. వాటిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. భారీ బడ్జెట్‌తో సిద్ధం కానున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్' హీరో యశ్ సహ నిర్మాతగానూ వ్యవహరించనున్నారు. సినిమాకు ఎంతో ముఖ్యమైన సంగీతం కోసం మూవీ యూనిట్ ఆస్కార్ విజేతలను సెలక్ట్ చేసుకున్నట్లు సమాచారం.

# ట్రెండింగ్ అవుతున్న పుష్ప సింగిల్ ప్రోమో లుక్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంఛ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్‌తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్‌గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది.

సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

# కేసీఆర్ కుటుంబసభ్యులు పోటీ చేయని ఎన్నికలు

## - బీఆర్ఎస్‌లో ఆ లోటు కనిపిస్తోందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కేసీఆర్ కుటుంబసభ్యులది కీలక పాత్ర. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తర్వాత ఆయన కుటుంబసభ్యులు ఎన్నికల్లో పాల్గొనని సందర్భం లేదు. మొదటిసారిగా ఆ కుటుంబం నుంచి ఎన్నికల బరిలో నిలబడలేదు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తర్వాత 2004 నుంచి 2019 వరకు జరిగిన అన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఆ కుటుంబం నుంచి ఎవరో ఒకరు పోటీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అయితే చెప్పాల్సిన పని లేదు. రాష్ట్రంలోని 17 స్థానా లకు గాను హైదరాబాద్ మినహాయించి మిగతా 16 స్థానాల్లో ముక్కోణ పోటీ జరుగుతోంది. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కేసీఆర్ కుటుంబం పోటీలో లేకుండా మొదటి సారిగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి.

### లోక్‌సభకు పలుమార్లు పోటీ చేసిన కేసీఆర్, కవిత

ఉప ఎన్నికలను కలుపుకుని పదేండ్లలో కేసీఆర్ మొత్తం ఐదు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో సిద్ధిపేట ఎమ్మెల్యేగా, కరీంనగర్ ఎంపీగా పోటీ చేసి రెండు చోట్ల గెలుపొందారు. అనంతరం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం యూపీఏ నుంచి బయటకు వచ్చి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. 2006, 2008 ఉప ఎన్నికల్లో ఎంపీగా ఆయన వరుసగా విజయం సాధిం చారు. 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పొత్తుతో మహబూబ్ నగర్ నుంచి విజయం సాధించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానానికి గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన ఆయన రెండు చోట్ల గెలుపొందారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ఎంపీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా కొనసాగారు. ఇక అదే సమయంలో కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2019లో జరిగిన లోక్ సభ సాధారణ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మరోసారి పోటీ చేసిన కవిత బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. మరోసారి పోటీ చేయడానికి ఆమె సన్నాహాలు చేసుకున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత మారిపోయిన పరిస్థితులతో మనసు మార్చుకున్నారు.

### కేసీఆర్ సహా పలువురు పోటీ చేస్తారని ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పలువురు పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండటం కంటే ఢిల్లీలో రాజకీయాలు చేయడం బెటరని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా మెదక్ నుంచి పోటీ చేస్తారని అనుకున్నారు. మెదక్ కాకపోయినా కరీంనగర్ నుంచి అయినా పోటీ చేస్తారని భావించారు. కవిత ఖచ్చితంగా నిజామాబాద్ నుంచి పోటీ చేస్తారని అంచనా వేశారు. ఇక కేటీఆర్ పేరు మల్కాజిగిరి నుంచి ప్రచారంలోకి వచ్చింది. పలు సందర్భాల్లో ఆయన రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు . మల్కాజిగిరి నుంచి పోటీ చేద్దాం రమ్మని సవాల్ చేశారు. అయితే టిక్కెట్ల కసరత్తులో మాత్రం పూర్తిగా కేసీఆర్ కుటుంబసభ్యులను దూరం పెట్టారు. అసలు పరిగణనలోకి తీసుకోలేదు. బలమైన పార్టీ నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయినా కేసీఆర్,కేటీఆర్, కవిత వంటి వారి పోటీ గురించి ఎలాంటి ఆలోచన చేయలేదు. వీళ్లైనంత బలమున్న ఇతర నేతల్ని పోటీకి పెట్టారు.

### ఓడిపోతే సమస్య అవుతుందని అందర్నీ దూరం పెట్టారా.?

ఎన్నికల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాక ముందే ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత అరెస్టు అయ్యారు. అప్పటికే ఆమెకు అభ్యర్థిత్వం వద్దని పోటీకి కవిత దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాద్ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను బరిలోకి దింపింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులు పోటీ చేసి ఓడిపోతే రాజకీ యంగా నష్టం జరుతుందని భావించిన ఆయన తన కుటుంబాన్ని ఎన్నికలకు కావాలనే దూరంగా ఉంచారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జైలులో ఉండటం, రాష్ట్రంలో అధికారంలో లేక పోవడం తదితర కారణాలతో పాటు ఓటమి పాలైతే పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటుందనే భయంతో మొదటి సారి బీఆర్ఎస్ అధినేత కుటుంబం పోటీకి దూరంగా ఉందని భావిస్తున్నారు.

### అభ్యర్థిగా ప్రకటించి ఉంటే కవితకు బెయిల్ దక్కి ఉండేదా ?

అయితే కవితకు అభ్యర్థిగా ఖరారు చేసినట్లయితే కవితకు బెయిల్ వచ్చేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ పూర్తయ్యే వరకూ ఈ బెయిల్ ఉంటుంది. ఆయన తన రాజకీయ అవసరాలను దెబ్బకొట్టేందుకు ఎన్నికల్లో పోటీ, ప్రచారం చేయకుండా చేసేందుకు కేసులో ఇరికించిందని కోర్టు ముందు బలంగా వాదించారు.

అదే సమయంలో సంజయ్ సింగ్ కు డబ్బు ఎలా చేరిందన్న దానిపై ఈడీ ఆధారాలు చూపించలేకపోయింది. దీంతో సంచలనాత్మక రీతిలో బెయిల్ మంజూరు అయింది. కవితకు కూడా లోక్‌సభ టిక్కెట్ ఇచ్చి ఉంటే దాన్నే కారణంగా చూపి ఆమె కూడా బెయిల్ తెచ్చుకునే అవకాశం ఉండేదన్న అభిప్రాయం న్యాయవర్గాల్లో ఉంది. ఆమె సిట్టింగ్ ఎంపీ కానప్పటికీ బీఆర్ఎస్ తరపున ప్రచారం చేయడంలో కీలకంగా ఉంటారు. ఆమె రాజకీయ అవకాశాలను నిరూపితం కాని కేసులో కస్టడీ కూడా పూర్తయిన తర్వాత జైల్లో ఉంచాల్సిన అవసరం లేదని కవిత లాయర్లు వాదిస్తున్నారు. కారణం ఏదైనా కేసీఆర్ కుటుంబసభ్యులు పోటీ చేయని ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

# శ్రీశైలం దేవస్థానంలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీశైలమహాక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది కాగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు పర్యవేక్షకులు అయ్యన్న పారిశుద్ధ్యపు సిబ్బందితో దేవస్థానం చెకో పోస్టు వద్ద ప్లాస్టిక్ బాటిళ్ళను, చెత్త చెదారాన్ని తీసివేసి శుభ్ర పరిచారు. అలాగే వివిధ వాహనాలను తనిఖీ చేసి ప్లాస్టిక్ బాటిళ్ళను క్షేత్రపరిధిలోకి తీసుకురాకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు.కాగా స్థానికులు, స్థానిక వ్యాపారులు, హోటళ్ళ నిర్వాహకులు మొదలైనవారంతా ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి బదులు కాగితపు కవర్లు, గుడ్డ సంచులు (వస్త్రంతో రూపొందించిన సంచులు), జ్యూట్ బ్యాగులు మొదలైనవాటిని వినియోగించవలసినదిగా తెలియజేయడమైనది.అదేవిధంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలకు బదులుగా మట్టి, స్టీలు, రాగి సీసాలను వినియోగించుకోవచ్చు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది.కావున స్థానికులు, స్థానిక వ్యాపారులు, హోటళ్ళ నిర్వాహకులు, సత్రాల నిర్వాహకులు మొదలైనవారందరు కూడా ప్లాస్టిక్ నిషేధంపై దేవస్థానానికి సహకరించవలసినదిగా తెలియజేయడమైనది.

# కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

**- సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు**

**- తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కెటిఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పేరుకు కూల్చివేతలు యధావిధిగా నిర్మాణాలు

**- లంచాలతో తిరిగి నిర్మాణాలు చేపిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- కూల్చివేతలు చేసిన తిరిగి నిర్మాణాలు చేయడం ఏమిటని స్థానికుల ప్రశ్న**

**- అధికారుల లంచాలతో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి**

**- సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అంతం లేదా.?**



సీతాఫలామండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తూతూ మంత్రంగా తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత నెల రోజుల క్రితం ఈ అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు రావడంతో సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏదో స్పందించినట్టు ఆగమేఘాలమీద తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి అక్రమ నిర్మాదారునికి పూర్తిగా సహకరిస్తూ తిరిగి నిర్మాణ పనులను యధావిధిగా కొనసాగిస్తున్నారు. కూల్చి వేసిన అక్రమ నిర్మాణాలను తిరిగి నిర్మించడం వెనక భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలను గతంలో నిబంధనలకు అనుకూలంగా చేసేవారు గోడలను, స్లాబును, పిల్లర్లను కూల్చివేసి గ్యాస్ కట్టర్ తో సీకులను సైతం కట్ చేసి తిరిగి నిర్మాణం చేస్తే కేసులు పెడతామని నిర్మాణ పనులను ఎట్టి పరిస్థితిలో చేయవద్దంటూ హెచ్చరించేవారు. కానీ ప్రస్తుతం అధికారులు లంచాలకు అలవాటు పడి మొక్కుబడిగా కూల్చివేసి అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని కూల్చివేతలు చేసిన మరుసటి రోజు నుండే నిర్మాణ పనులు యధావిధిగా జరగడం చర్చనీయాంశంగా మారింది. సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించడంతోపాటు స్థానిక రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొని పత్రికలో కథనాలు వచ్చిన కూల్చివేతలు చేయకుండా అధికారులు మీనవేషాలు వేస్తున్నారని లంచాలు ఇస్తే సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు నియమనిబంధనలు కనపడవా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



### కూల్చివేసిన భవనాలు యధావిధిగా నిర్మాణాలు

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో కూల్చివేసిన నిర్మాణాలు యధావిధిగా నిర్మాణ పనులు జరగడంపై స్థానికులు మండిపడుతున్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఆర్య సమాజ్ పక్క అక్రమ నిర్మాణం రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని 5 అంతస్తుల నిర్మాణం చేశారు. నిర్మాణ సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ స్థాయిలో నజరానా ఇవ్వడంతో తూతూ మంత్రంగా కూల్చి వేయడంతో మరుసటి రోజు నుండే నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతున్నాయి దీని వెనక అధికారులకు లక్షలలో ముట్టజెప్పినట్టు దానితో నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతున్న అధికారులు సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవడం వల్ల అవినీతికి నిదర్శనంగా మారిందని అదే కాకుండా పక్కింటి నెంబర్ 12-10 -587 /69/4 వద్ద ఓ అక్రమ నిర్మాణదారుడు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలతో రెండంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణం చేయడం విడ్డూరంగా మారిందని స్థానిక రాజకీయ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణదారునికి పూర్తిగా సహకరిస్తున్నారని అందుకే తూతూ మంత్రంగా కూల్చివేసి మరుసటి రోజు నుండే నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణదారణపై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని ఇలా జిహెచ్ఎంసి ఆదాయానికి టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది భారీ స్థాయిలో గండి కొడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కూల్చివేతలు చేసిన నిర్మాణాలను భవిష్యత్తులో నిర్మాణ పనులు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588